# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 309, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -13 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఏపీ ఈఏపీసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల..
## ఈ వారంలోనే ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం




అమరావతి, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీరింగ్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్, అగ్రికల్చర్-ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించనున్న ఏపీ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 (ఈఏపీసెట్) నోటిఫికేషన్ విడుదలైంది.

## హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేసిన పోసాని కృష్ణమురళి




- జైలు నుంచి పోసాని విడుదల అవుతారనుకుంటున్న తరుణంలో ట్విస్ట్
- పోసానిపై పీటీ వారెంట్ వేసిన గుంటూరు సీఐడీ పోలీసులు
- పీటీ వారెంట్ ను హైకోర్టులో సవాల్ చేసిన పోసాని

## తమిళనాడులో ప్రభుత్వ ఉద్యోగాలకు తమిళ భాష : మద్రాస్ హైకోర్టు బెంచ్ కీలక వ్యాఖ్యలు

- ప్రభుత్వ ఉద్యోగాల కోసం తమిళం తప్పనిసరి అన్న మధురై బెంచ్
- తమిళం తెలియకపోతే నిత్యం ప్రజల్లో ఉండి ఎలా పని చేస్తారని ప్రశ్న
- తమిళం రాయడం, చదవడం నేర్చుకోవాలన్న హైకోర్టు బెంచ్




# ఆడవాళ్లే తెలివైనవారు

### ఏపీ అసెంబ్లీలో మహిళా సాధికారితపై సీఎం

## టీడీపీ తెలుగింటి ఆడపడుచుల పార్టీ



- ఎన్టీఆర్ టీడీపీ పెట్టినప్పటి నుంచి ఉమెన్ ఎంపవర్మెంట్‌కు కృషి చేశారని చంద్రబాబు గుర్తుచేశారు
- డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వసారు
- ఒక పబ్లిక్ పాలసీ ఎంత మార్పు తీసుకుని వస్తుందో, ఇది ఒక ఉదాహరణ అని సీఎం చంద్రబాబు
- టీడీపీ ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం

అమరావతి : తల్లికి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వకుండా వేధించిన వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారని వైఎస్ జగన్ ను ఉద్దేశించి సీఎం చంద్రబాబు విమర్శలు చేశారు. మహిళా సాధికారితపై అసెంబ్లీలో మాట్లాడిన సీఎం... డీలిమిటేషన్ పూర్తైయితే 75 మంది మహిళలు అసెంబ్లీ వస్తారని చెప్పారు. టీడీపీ.. .ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు ఇస్తే... తల్లికి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వకుండా వేధించిన వ్యక్తి గతంలో ఈ సభలో ఉన్నారని వైఎస్ జగన్ ను ఉద్దేశించి సీఎం చంద్రబాబు విమర్శలు చేశారు. ఏపీ అసెంబ్లీలో మహిళా సాధికారితపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు టీడీపీ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని చెప్పారు.

## రేవంత్ రెడ్డి... చంద్రబాబు సేవలో నిమగ్నమయ్యారు: హరీశ్ రావు



- గవర్నర్ ప్రసంగంలో దశ, దిశ లేదన్న హరీశ్ రావు
- చేయనివి చెప్పినట్లు, ఇవ్వనివి ఇచ్చినట్లు అబద్ధాలు చెప్పారని మండిపాటు
- అబద్ధాలను నమ్మించడానికి గవర్నర్‌ను వాడుకోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్య

### నన్ను ఎంతో అవమానించారు... కష్టపెట్టారు...
## వారిని పక్కన పెట్టకపోతే జగన్ కు భవిష్యత్తు ఉండదు



అమరావతి : కాకినాడ పోర్టు వాటాలను బలవంతంగా బదిలీ చేయించుకున్నారన్న కేసులో నిందితుడిగా ఉన్న మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సీఐడీ విచారణ ముగిసింది. విచారణ అనంతరం ఆయన మీడియాలో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.



## ఫీజు పోరు అని పేరు పెట్టి... ఆ తర్వాత యువత పోరు అని మార్చారు

- దేనిమీద పోరాడుతున్నారో క్లారిటీ లేదని లోకేశ్ విమర్శ
- గతంలో రూ. 4,500 కోట్ల ఫీజులు బకాయిలు పెట్టారని మండిపాటు
- ఫీజు రీయింబర్స్ మెంట్ పై చర్చకు సిద్ధమా? అని సవాల్

## తెలంగాణలోని పరిస్థితికి చావు డప్పు కొట్టాలి కానీ గవర్నర్ ప్రసంగం పెళ్లికి డీజే కొట్టినట్లుగా ఉంది



- రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదో ఉద్ధరిస్తున్నట్లుగా గవర్నర్ ప్రసంగా సాగిందని విమర్శ
- గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేత ప్రెస్ మీట్‌లా ఉందని ఎద్దేవా
- గవర్నర్ చేత అబద్ధాలు చెప్పించారన్న కేటీఆర్

## రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర ఎంతో ఉంది

- నిరుద్యోగ సమస్య ఉద్యమాన్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిందన్న రేవంత్ రెడ్డి
- కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా అని ప్రశ్న



## ప్రతి కార్యకర్తకి అండగా ఉంటా : వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగన్

- కన్నుమూసి తెరిచేలోగా ఏడాది గడిచిపోయిందన్న జగన్
- ప్రతిపక్షంలో కూర్చోవడం వైసీపీకి కొత్తకాదని వ్యాఖ్య
- ప్రజల గొంతుకగా వైసీపీ పోరాడుతుందన్న జగన్




వివరాలు 2లో..


అమరావతి : కన్నుమూసి తెరిచేలోగా ఏడాది సమయం గడిచిపోయిందని... మరో మూడు, నాలుగేళ్లు గడిస్తే మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధినేత జగన్ అన్నారు. ప్రతిపక్షంలో కూర్చోవడం వైసీపీకి కొత్తకాదని... గతంలో పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని తెలిపారు.

# దేశానికి ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ముందుకు వెళుతున్నాం

### "నా తెలంగాణ ఒక అసాధారణ పరివర్తనకు చేరువలో ఉంది

- అవకాశాలకు నెలవుగా, అభివృద్ధి మార్గంలో సాధికారత కలిగిన రాష్ట్రంగా ఉన్న తెలంగాణ భవిష్యత్తు మరింత ఉజ్వలమైంది
- భవిష్యత్తు కోసం ప్రభుత్వ ప్రాధాన్యతలు, విజన్‌కు ప్రతిబింబం
- ప్రజల సాధికారత కోసం, సమ్మిళిత వృద్ధి కోసమని స్పష్టమైన విజన్
- జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫారసుల ఆధారం ఎస్సీ ఉప వర్గీకరణపై బిల్లును ప్రవేశపెట్టనుంది



హైదరాబాద్ : అన్ని రంగాల్లో సమృద్ధిని సాధిస్తూ, పురోగతిలో దేశానికి దిక్సూచిగా తెలంగాణను నిలబెట్టే నిర్మాణానికి అందరం సంఘటితంగా, విశ్వాసంతో, నిబద్ధతతో కలిసి ముందుకు సాగుదామని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారు పిలుపునిచ్చారు. అవకాశాలకు నెలవుగా, అభివృద్ధి మార్గంలో సాధికారత కలిగిన రాష్ట్రంగా ఉన్న తెలంగాణ భవిష్యత్తు మరింత ఉజ్వలమైంది. మిగతా..2లో

## జనసేన ఆవిర్భావ సభకు నామకరణం చేసిన పవన్...

# పేరు ఇదే!




- మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ సభ
- పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద సభ
- భారీ ఏర్పాట్లు చేస్తున్న జనసేన

అమరావతి : ఈ నెల 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు 'జయకేతనం' అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న 'జయకేతనం' సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని మిగతా..2లో

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
గురువారం - 13 - మార్చి - 2025

## ఏపీ ఈఏపీసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల..
## ఈ వారంలోనే ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రకటన విడుదల చేసింది. ఈ ఏడాది కూడా ఈఏపీసెట్ పరీక్షను జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ (జేఎన్‌టీయూకే) నిర్వహించనుంది. ఈఏపీసెట్ 2025లో వచ్చిన ర్యాంకు ఆధారంగా ఏపీలోని యూనివర్సిటీలు, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్, అఫిలియేటెడ్ ప్రొఫెషనల్ కాలేజీల్లో అండర్ గ్రాడ్యుయేట్ ప్రొఫెషనల్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు మార్చి 15వ తేదీ నుంచి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఆన్‌లైన్ దరఖాస్తులు ఏప్రిల్ 24, 2025వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఇక ఏపీ ఈఏపీసెట్ 2025 పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో మే 19 నుంచి 27వ తేదీ వరకు జరుగనున్నాయి. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు మే 19, 20 తేదీల్లో పరీక్షలు జరుగుతాయి. ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు మే 21 నుంచి 27వ తేదీ వరకు జరుగుతాయి. దరఖాస్తులకు సంబంధించిన విద్యార్హతలు, అర్హతలు, ఆలస్య రుసుములతో దరఖాస్తుకు చివరి తేదీలు, పరీక్షల సిలబస్ వంటి ఇతర వివరాలు వివరణాత్మక నోటిఫికేషన్ విడుదలైన తర్వాత చెక్ చేసుకోవచ్చు. రైల్వే శాఖ అసిస్టెంట్ లోకో పైలట్ సీబీటీ- 2 పరీక్షల సిటీ ఇంటిమేషన్ స్లిప్పులు తాజాగా విడుదల చేసింది. రెండో విడత పరీక్షకు ఎంపికైన అభ్యర్ధులు అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి సిటీ ఇంటిమేషన్ ఇంటిమేషన్ స్లిప్పులోని వివరాలు తెలుసుకోవచ్చు. ఈ ఏడాది స్లిప్పులోని వివరాలు తెలుసుకోవచ్చు. ఈ ఏడాది ఫిబ్రవరిలో టీ ఫిజిబీటీ %×% ఫలితాలను, కటాఫ్ మార్కులు విడుదల చేయగా అందులో మొత్తం 1,251 మంది అభ్యర్ధులు సీబీటీ-2 పరీక్షకు ఎంపికయ్యారు. సిటీ ఇంటిమేషన్ వివరాల్లో ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్‌డెస్క్ నెం.9513631459 ను సంప్రదించవచ్చని రైల్వే బోర్డు తెలిపింది. పరీక్షకు నాలుగు రోజుల ముందుగా అడ్మిట్ కార్డులు విడుదల చేస్తారు. మార్చి 19, 20 తేదీల్లో పరీక్షలు జరుగుతాయి.

## హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేసిన పోసాని కృష్ణమురళి

అమరావతి : సినీ నటుడు పోసాని కృష్ణమురళి కేసుల వ్యవహారంలో ఈరోజు కీలక పరిణామం చోటు చేసుకుంది. సీఐడీ పోలీసులు వేసిన పీటీ వారెంట్ ను ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. పోసాని తరఫున వైసీపీ రాష్ట్ర లీగల్ వ్యవహారాల కార్యదర్శి, మాజీ ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం విచారణ చేపట్టనుంది. పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే అభియోగాలపై పోసానిపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. అన్ని కేసుల్లో ఆయనకు కోర్టులు రిమాండ్ విధించాయి. మరోవైపు అన్ని కేసుల్లో బెయిల్ కూడా మంజూరయింది. జైలు నుంచి పోసాని విడుదలవుతారని భావిస్తున్న తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గుంటూరు సీఐడీ పోలీసులు పీటీ వారెంట్ వేయడంతో ఆయన విడుదల ఆగిపోయింది. ఈ నేపథ్యంలోనే పీటీ వారెంట్ ను సవాల్ చేస్తూ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.

## తమిళనాడులో ప్రభుత్వ ఉద్యోగాలకు తమిళ భాష
## : మద్రాస్ హైకోర్టు బెంచ్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : తమిళనాడులో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించే అభ్యర్థులకు తమిళం రావాలని, రాయడం, చదవడం నేర్చుకోవాలని మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ స్పష్టం చేసింది. ప్రభుత్వ ఉద్యోగాలకు తమిళం తప్పనిసరి అని తెలిపింది. నిత్యం ప్రజల మధ్య ఉండి పని చేయాల్సిన ఉద్యోగులకు మాతృభాష అయిన తమిళం తెలియకపోతే రోజువారీ పనులను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించింది. తమిళ భాషలో నిర్వహించిన పరీక్షలో విఫలమైనందుకు తనను తమిళనాడు ఎలక్ట్రిసిటీ బోర్డు ఉద్యోగం నుంచి తొలగించిందని ఆరోపిస్తూ జయకుమార్ అనే వ్యక్తి మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. తన తండ్రి నావికాదళంలో పని చేస్తుండటం వల్ల తాను సీబీఎస్ఈ పాఠశాలల్లో చదివానని, దీంతో తమిళం నేర్చుకోలేకపోయానని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. అతని పిటిషన్‌ను తోసిపుచ్చిన న్యాయస్థానం, తమిళం రావాల్సిందేనని తెలిపింది. ఏ రాష్ట్రంలో అయినా ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర భాష వచ్చి ఉండాలని లేదంటే వారు విధులను సమర్థవంతంగా నిర్వహించలేరని కోర్టు వ్యాఖ్యానించింది.

## జనసేన ఆవిర్భావ సభకు నామకరణం చేసిన పవన్... పేరు ఇదే!

నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని... ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతి అద్దం పట్టేలా ఉండబోతుందని మనోహర్ తెలిపారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునేలా వేదికకు మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామని ఆయన వెల్లడించారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్యారావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు. రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన డొక్కా సీతమ్మ పేరు పెట్టామని వెల్లడించారు. ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలను స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు మనోహర్ పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో పోటీ చేసిన ప్రతీ స్థానంలో గెలిచిన ఏకైక పార్టీగా జనసేన నిలిచిందని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించింది, ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, పిఠాపురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. మార్చి 14న జరిగే ఈ సభలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని ఆయన వివరించారు.

## రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర ఎంతో ఉంది

హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ సమస్య అంశం తెలంగాణ ఉద్యమాన్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిందని ఆయన అన్నారు. రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేసుకున్నారు. కానీ గత ప్రభుత్వానికి ఉద్యోగం పట్ల బాధ్యత లేక నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరకలేదని అన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు తీస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తాను గతంలోనే చెప్పానని, ఇప్పుడు అదే నిజమైందని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 50 వేలకు పైగా నియామకాలు చేపట్టిందని తెలిపారు. నియామకాలకు సంబంధించి కోర్టుల్లో ఉన్న చిక్కుముళ్లను విప్పుతూ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. గతంలో సంతలో సరకులా ప్రశ్నాపత్రాలను అమ్మారని ఆరోపించారు. 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 25 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 36.7 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రూ. 25 వేల వరకు ఖర్చవుతోందని, ప్రభుత్వ పాఠశాలల్లో రూ. 1 లక్ష వరకు ఖర్చవుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా అని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును విద్యాశాఖ తీర్చిదిద్దాలని సూచించారు. బడ్జెట్‌లో విద్యాశాఖకు ప్రాధాన్యత ఇచ్చామని, అందుకే రూ.21,650 కోట్లు కేటాయించామని చెప్పారు.

## ప్రతి కార్యకర్తకి అండగా ఉంటా
## : వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగన్

మొదటి పేజీ తరువాయి

వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జెండాను జగన్ ఆవిష్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల కష్టాల నుంచి పుట్టిన పార్టీ వైసీపీ అని జగన్ అన్నారు. వైసీపీ ఆవిర్భవించి 15 ఏళ్లు అవుతోందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలను అక్కున చేర్చుకున్నామని చెప్పారు. వైసీపీ చెప్పిందంటే... తప్పకుండా చేస్తుందనే నమ్మకం ప్రజల్లో ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. ప్రజల గొంతుకగా వైసీపీ పోరాడుతుందని చెప్పారు. వసతి దీవెనకు ఏడాదికి రూ. 1,100 కోట్లు, ఫీజు రీయింబర్స్ మెంట్ కు రూ. 2,800 కోట్లు కావాలని... అయితే కూటమి ప్రభుత్వం గత ఏడాది కేవలం రూ. 700 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకుందని మండిపడ్డారు. పిల్లలకు కేటాయింపులు చేయాల్సింది పోయి వారిని ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ చేయనంత సంక్షేమం, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం అందించిందని అన్నారు. ఈరోజు నిర్వహిస్తున్న పోరుబాటలో పాల్గొంటున్న యువత, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. ఇన్నేళ్లుగా వైసీపీతో కలిసి నడుస్తున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# దేశానికి ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ముందుకు వెళుతున్నాం

మొదటి పేజీ తరువాయి

ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ పరిపుష్టి, సాంకేతిక విజ్ఞానంలో ఆధునికత, సామాజిక న్యాయం వంటి అంశాల్లో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలవబోతోందని గవర్నర్ గారు ఉద్ఘాటించారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ గారు ప్రసంగించారు. ప్రభుత్వం చేపట్టిన వినూత్నమైన కార్యక్రమాలతో పాటు ఉజ్వలమైన భవిష్యత్తుకు తెలంగాణ అభివృద్ధికి రూపుదిద్దుకున్న ప్రణాళికలను గవర్నర్ గారు తన ప్రసంగంలో ఆవిష్కరించారు. యువ నాయకుడు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పాలసీ, ప్రతి కార్యక్రమం, ప్రతి సంస్కరణ అవకాశాలు కల్పించడానికి, ప్రజల సాధికారత కోసం, సమ్మిళిత వృద్ధి కోసమని స్పష్టమైన విజన్‌తో నిర్దేశించబడిందని గవర్నర్ గారు వివరించారు. బడ్జెట్ కేవలం అంకెల కూర్పు కాదని, భవిష్యత్తు కోసం ప్రభుత్వ ప్రాధాన్యతలు, విజన్‌కు ప్రతిబింబమని పేర్కొన్నారు. గవర్నర్ గారు తన ప్రసంగంలో.. "నా తెలంగాణ ఒక అసాధారణ పరివర్తనకు చేరువలో ఉంది. ప్రభుత్వం ప్రతి పౌరుని ఆకాంక్షలను నెరవేర్చి దేశానికి ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ముందుకు వెళుతున్నాం. రైతులు, యువత, మహిళలు, కార్మికులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అభిప్రాయాలకు అనుగుణంగా అపరిమితమైన అవకాశాలతో తెలంగాణ తన ప్రయాణాన్ని వేగవంతం చేస్తూ అభివృద్ధికి ఒక దిక్సూచిలా, ఒక మోడల్ రాష్ట్రంగా ఉండాలని భావిస్తోంది. జయ జయహే తెలంగాణ %-% జననీ జయ కేతనం.. తెలంగాణ గేయం రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన పోరాటాలు, త్యాగాలను గౌరవించడమే కాకుండా భవిష్యత్తు కోసం ఆశను, స్ఫూర్తిని నింపుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించడం ద్వారా ప్రభుత్వం సాహసోపేతమైన మార్పు దిశగా ప్రయాణానికి శ్రీకారం చుట్టింది. సామాజిక న్యాయాన్ని అందించే దిశగా ఇటీవల నిర్వహించిన సర్వే ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పించడానికి ప్రభుత్వం ఒక బిల్లును ప్రతిపాదించింది. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫారసుల ఆధారం ఎస్సీ ఉప వర్గీకరణపై బిల్లును ప్రవేశపెట్టనుంది. గ్రామీణ పాలనను బలోపేతం చేయడం, భూ సంబంధిత సేవలను సరళతరం చేయడం, భూ సమస్యలను సకాలంలో పరిష్కరించడం వంటి భూ పరిపాలనను క్రమబద్ధీకరించి, పౌరులందరికీ భూ భద్రత కల్పించడానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టింది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఇంధన రంగంలో భద్రత, పెట్టుబడులు, ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ స్థిరమైన ఇంధనంలో అగ్రగామిగా ఉండేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ -2025 ద్వారా రోడ్ మ్యాప్‌ను ప్రకటించాం. రైతులు రాష్ట్రానికి ప్రాణం లాంటివారు. వ్యవసాయ రంగాన్ని పటిష్టపరచడానికి, భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉండేలా ఒక ప్రత్యేక సంస్థగా ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ, రైతు కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 260 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి రికార్డుతో దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తిదారుగా తెలంగాణ ఆవిర్భవించింది. రాష్ట్రంలో రూ. 20,616.89 కోట్లతో 25.35 లక్షల మంది రైతులకు 2 లక్షల చొప్పున పంట రుణమాఫీని అమలు చేసింది. రైతు భరోసా ఆర్థిక సహాయాన్ని ఏడాదికి ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచాం. రాష్ట్ర ప్రయోజనాలను కాపడటానికి కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయబద్ధమైన వాటా కోసం ట్రిబ్యునల్ %××% ముందు బలంగా వాదనను వినిపించింది. మహిళల సాధికారత, రక్షణ సమాన అవకాశాల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహాలక్ష్మి పథకం ద్వారా 149.63 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం, తద్వారా మహిళలకు 500.95 కోట్లు ఆదా చేసింది. ఇందిరా మహిళా శక్తి మిషన్ ద్వారా ఒక లక్ష కోట్ల ఆర్థిక సహాయంతో లక్ష మంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తోంది. గృహజ్యోతి పథకం ద్వారా 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందిస్తోంది. 43 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తూ రూ. 500 లకు ఎల్పీజీ సిలిండర్ అందిస్తోంది. యువజన సాధికారత కల్పించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ప్రపంచంతో పోటీ పడే నైపుణ్యాలు గల ప్రతిభావంతులను అందించడానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (చ%ూజ%) అందించే కార్యక్రమం చేపట్టాం. గత సంవత్సర కాలంలో 55 వేల మందికి పైగా యువతీ యువకులను ప్రభుత్వ ఉద్యోగాల్లో భర్తీ చేశాం. క్రీడల్లో గ్లోబల్ లీడర్‌గా ఎదగాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు బిల్లును ఆమోదించాం. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల కోసం 40 శాతం డైట్, 200 శాతం కాస్మెటిక్ చార్జీలను పెంచాం. మెట్రో రైలు నెట్ వర్క్ విస్తరణ, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీ ఏర్పాటు వంటి ప్రాజెక్టులతో దేశంలోనే నెట్ జీరో సిటీగా ఆవిర్భవించాలన్న ఆకాంక్షతో ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దడానికి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేస్తోంది. 7 మండలాలు, 56 గ్రామాలతో 765 చ.కి.మీ విస్తీర్ణంలో ఈ ఫ్యూచర్ సిటీ దేశంలో పట్టణాభివృద్ధిలో ఒక నమూగా నిలువబోతోంది" అని గవర్నర్ గారు వివరించారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, ఆరోగ్యశ్రీ పథకం కింద కుటుంబానికి 10 లక్షలకు పెంపు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు గృహ నిర్మాణం, విద్య, ఉపాధికి తీసుకున్న చర్యలు, రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా పారిశ్రామిక వృద్ధి సాధన, పెట్టుబడులను ఆకర్షించడం, ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ఐటీ హబ్‌ల విస్తరణ, ఏఐ, డేటా సెంటర్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణ తన హోదాను సుస్థిరం చేసుకుంటున్న విధానాలు.. వంటి అనేక అంశాలల్లో తెలంగాణ లక్ష్యాలను గవర్నర్ గారు తన ప్రసంగంలో ప్రస్తావించారు



## తెలంగాణలోని పరిస్థితికి చావు డప్పు కొట్టాలి
## కానీ గవర్నర్ ప్రసంగం పెళ్లికి డీజే కొట్టినట్లుగా ఉంది

హైదరాబాద్ : తెలంగాణలో ప్రస్తుతం ఉన్న పరిస్థితికి చావు డప్పు కొట్టాలని, కానీ పెళ్లిలో డీజే కొట్టినట్లుగా అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించిన అనంతరం సభ వాయిదా పడింది. అనంతరం మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదో ఉద్ధరించిందన్నట్లుగా గవర్నర్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఈ ప్రసంగం గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేతల ప్రెస్‌మీట్‌లా ఉందని ఎద్దేవా చేశారు. 420 హామీల్లో ఒక్క హామీ నెరవేర్చకుండా లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గవర్నర్ మందలిస్తారని భావించామని, కానీ గాంధీ భవన్‌లో కార్యకర్తలా ప్రసంగించారని ఆయన విమర్శించారు. ఒక్క కొత్త ప్రాజెక్టుకు ఇటుక కూడా ఈ ప్రభుత్వం పెట్టలేదని ఆయన అన్నారు. ఢిల్లీకి మూటలు పంపడానికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. దావోస్ ద్వారా లక్షా డెబ్బై రెండు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని డబ్బా కొట్టారని, కానీ తాము తీసుకొచ్చిన కంపెనీలు ఈరోజు ఇతర రాష్ట్రాలకు తరలి పోయాయని అన్నారు. రుణమాఫీ పూర్తయిందని గవర్నర్ చేత కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పించిందని ఆరోపించారు. ఈ ప్రసంగంతో గవర్నర్ స్థాయిని తగ్గించారని విమర్శించారు. గవర్నర్ ప్రసంగంలో రైతులకు భరోసా ఇచ్చే ఒక్క మాట కూడా లేదన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు సాంత్వన, భరోసా ఇచ్చే మాట రాలేదని అన్నారు. రేవంత్ రెడ్డి చేతకానితనం వల్ల వేలాది ఎకరాలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని మండిపడ్డారు.సాగునీటి సంక్షోభం, రైతుల ఆత్మహత్యలపై గవర్నర్ ప్రసంగంలో ఊసు లేదన్నారు. గవర్నర్ ప్రసంగంలో కొత్త విషయాలు ఏమీ లేవని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వల్ల వరిధాన్యం ఉత్పత్తిలో భారతదేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ అయిందని గవర్నర్ ప్రసంగంలో చెప్పించారని, 14 నెలల కాలంలో ఇదంతా చేశారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలోనే వరిధాన్యంలో తెలంగాణ ముందు నిలిచిందన్నారు. కాంగ్రెస్ హయాంలో పంటలు ఎండబెట్టడం వల్ల, రైతు బంధు ఇవ్వకపోవడం వల్ల, విద్యుత్ అస్తవ్యస్తం వల్ల, రైతుల ఆత్మహత్య వల్ల ఈ ఏడాది కాలంలో తెలంగాణ నెంబర్ వన్ అయిందా? అలా చెప్పడానికి సిగ్గుండాలని దుయ్యబట్టారు. లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంటే రైతులను ఓదార్చడానికి ఒక్క మంత్రి, ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే రావడం లేదని ఆయన అన్నారు. ఊళ్లల్లోకి కాంగ్రెస్ నేతలు వస్తే ప్రజలు, రైతులు తరిమి తరిమి కొడుతున్నారని అన్నారు. తెలంగాణలోని ఏ గ్రామంలో కూడా 25 శాతం నుండి 30 శాతానికి మించి రుణమాఫీ జరగలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరుకు కూడా వెళ్లి చూద్దామని సవాల్ చేశారు. లక్షా అరవై రెండు వేల కోట్ల రూపాయల అప్పు చేసి ఒక్క పథకాన్ని కూడా ప్రారంభించని అసమర్థ ప్రభుత్వం అని మండిపడ్డారు. కమీషన్ ఇస్తేనే మంత్రులు పని చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్, కాంగ్రెస్ కమీషన్లను తట్టుకోలేక తెలంగాణలో నిర్మాణ రంగం కుదేలయిందని అన్నారు. "తెలంగాణలో పరిస్థితి దారుణంగా ఉంటే, గవర్నర్‌తో చెప్పించిన ప్రతి పదం అబద్ధం, ఆయన నోటి నుండి వచ్చిన ప్రతి మాట అసత్యం, ప్రతి వాక్యం పచ్చి మోసం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ద

## నన్ను ఎంతో అవమానించారు... కష్టపెట్టారు...
## వారిని పక్కన పెట్టకపోతే జగన్ కు భవిష్యత్తు ఉండదు

మొదటి పేజీ తరువాయి

పార్టీలో ఎదగడానికి తనను కొందరు కిందకు లాగారని ఆయన అన్నారు. వైసీపీ అధినేత జగన్ చుట్టూ ఉన్న కోటరీ కారణంగా ఆయనకు తీవ్ర నష్టం జరుగుతోందని చెప్పారు. కోటరీ నుంచి బయటకు రాకపోతే జగన్ కు రాజకీయ భవిష్యత్తు ఉండదని అన్నారు. తన మనసులో జగన్ కు సుస్థిరమైన స్థానం ఉందని విజయసాయి చెప్పారు. జగన్ మనసులో మాత్రం తనకు స్థానం లేదని... అందుకే తాను పార్టీ నుంచి బయటకు వచ్చేశానని తెలిపారు. కోటరీ వల్లే తాను జగన్ కు దూరమయ్యానని చెప్పారు. కోటరీ మాటలు వినొద్దని జగన్ కు స్పష్టంగా చెప్పానని తెలిపారు. భవిష్యత్తుల్లో మళ్లీ వైసీపీలో చేరే అవకాశమే లేదని స్పష్టం చేశారు. విరిగిపోయిన మనసు మళ్లీ అతుక్కోదని అన్నారు. ఏ పార్టీలో చేరాలనేదానిపై తాను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు వినకూడదని విజయసాయి అన్నారు. చెప్పుడు మాటలు వింటే... ఆ నాయకుడే కాదు... ప్రజలు, పార్టీ కూడా నష్టపోకతప్పదని చెప్పారు. తనకు, జగన్ మధ్య కొందరు విభేదాలు సృష్టించారని తెలిపారు. కోటరీకి అనుకూలంగా ఉంటేనే జగన్ వద్దకు తీసుకెళతారని చెప్పారు. జగన్ వద్దకు ఎవరినైనా తీసుకెళ్లాలంటే... కోటరీకి లాభం చేకూర్చాల్సి ఉంటుందని తెలిపారు. జగన్ బాగుండాలనే పార్టీ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా తాను కోరుకుంటున్నానని అన్నారు. కోటరీ నుంచి బయట పడకపోతే జగన్ భవిష్యత్తు కష్టంగా ఉంటుందని చెప్పారు. "సార్... మీ మనసులో నాకు స్థానం లేదు. మీ మనసులో స్థానం లేనప్పుడు నేను పార్టీలో ఉండలేను. ఎవరు నిజాలు చెబుతున్నారో... ఎవరు అబద్ధాలు చెబుతున్నారో అర్థం చేసుకోండి. కోటరీ నుంచి బయటపడండి" అని జగన్ తో తాను మాట్లాడినప్పుడు ఆయనకు స్పష్టంగా చెప్పానని విజయసాయి తెలిపారు. పార్టీలో తనకు ఎన్నో పదవులు ఇచ్చారని... దీన్ని తాను కాదనడంలేదని చెప్పారు. కానీ, తనను ఎన్నో విధాలుగా అవమానించారని, కష్టపెట్టారని... తన మనసు విరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో ఉండాలని జగన్ తనను కోరినప్పటికీ తాను ఒప్పుకోలేదని చెప్పారు.

## ఆడవాళ్లే తెలివైనవారు

మొదటి పేజీ తరువాయి

తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది టీడీపీ అని గుర్తుచేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల బాగా చదువుకున్నారని, ప్రస్తుతం మహిళలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చిందన్నారు. ఒక పబ్లిక్ పాలసీ ఎంత మార్పు తీసుకుని వస్తుందో, ఇది ఒక ఉదాహరణ అని సీఎం చంద్రబాబు అన్నారు.

మహిళలకు ఆస్తిలో సమాన హక్కు :ఓవైపు మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సమయంలోనే మహిళల పట్ల వివక్షత చూపుతున్న సందర్భాలు చూస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ టీడీపీ పెట్టినప్పటి నుంచి ఉమెన్ ఎంపవర్మెంట్‌కు కృషి చేశారని చంద్రబాబు గుర్తుచేశారు. మహిళా సాధికారిత కోసం టీడీపీ ఎప్పుడూ పనిచేస్తుందని స్పష్టం చేశారు. టీడీపీ సిద్ధాంతం జండర్ ఈక్విటీ ద్వారా ఆడవారికి సమాన అవకాశాలు కల్పించామన్నారు. 1986లో ఎన్టీఆర్ హయాంలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించారన్నారు. తల్లికి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి నిన్నటి వరకూ ఇదే సభలో సీఎంగా ఉన్నారని మాజీ సీఎం జగన్‌ను ఉద్దేశించి సీఎం చంద్రబాబు విమర్శలు గుప్పించారు. ఇచ్చిన ఆస్తి విషయంలో కూడా కోర్టుకు వెళ్లి వెనక్కి ఇవ్వాలని అడిగారని ధ్వజమెత్తారు. "టీడీపీ ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. దీంతో మహిళలు బాగా చదువుకున్నారు. ప్రస్తుతం మహిళలకు ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. టీడీపీ హయాంలో ఆడబిడ్డ పుడితే రూ.5 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. డీలిమిటేషన్ పూర్తైతే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారు"- సీఎం చంద్రబాబు

50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం : గత టీడీపీ ప్రభుత్వ హాయంలో పసుపు, కుంకుమ కింద మహిళలకు రూ.10 వేల చొప్పున రూ.9,689 కోట్లు అందించామని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. టీడీపీ తెలుగింటి ఆడపడుచుల పార్టీ అన్నారు. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. డ్వాక్రాలో మహిళలు రూపాయి పొదుపు చేస్తే తాము రూపాయి ఇచ్చామన్నారు. డ్వాక్రా సంఘాల మద్దతుతో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తామని చెప్పారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 34 వేల ఎకరాలు రాజధాని కోసం ప్రజలు స్వచ్ఛందంగా ఇచ్చారన్నారు. అమరావతి బతికి ఉందంటే మహిళలు చూపించిన చొరవే కారణమని సీఎం చంద్రబాబు తెలిపారు.

## రేవంత్ రెడ్డి... చంద్రబాబు సేవలో నిమగ్నమయ్యారు: హరీశ్ రావు

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ సేవలో, చంద్రబాబు సేవలో నిమగ్నమయ్యారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రసంగంపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. గవర్నర్ ప్రసంగంలో దశ, దిశ లేదని అన్నారు. గత ఏడాది గవర్నర్ ప్రసంగానికి, ఈసారి గవర్నర్ ప్రసంగానికి తేడా ఏమీ లేదని పేర్కొన్నారు. గవర్నర్లు మారారు తప్పితే, ప్రసంగాలు మాత్రం మారలేదని ఎద్దేవా చేశారు. చేయనివి చేసినట్లు, ఇవ్వనివి ఇచ్చినట్లు, అబద్ధాలతో కూడిన ప్రసంగాన్ని ప్రభుత్వం గవర్నర్‌తో చెప్పించిందని సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ఏడాదిన్నర ప్రభుత్వ పాలనా వైఫల్యానికి గవర్నర్ ప్రసంగం నిదర్శనమని అన్నారు. అబద్ధాల ప్రచారాన్ని నమ్మించడానికి గవర్నర్ ప్రసంగాన్ని వాడుకోవడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "నిన్ను నువ్వు కనుగొనడానికి అత్యుత్తమ మార్గం ఇతరుల సేవలో నిమగ్నమవ్వడమే" అని మహాత్మాగాంధీ చెప్పిన మాటలతో గవర్నర్ 32 పేజీల ప్రసంగాన్ని మొదలు పెట్టారని అన్నారు. అయితే, నిజానికి రేవంత్ రెడ్డి అత్యుత్తమ మార్గం కోసం ఢిల్లీ సేవలో, చంద్రబాబు సేవలో నిమగ్నమయ్యాడని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో జీవితాలు మారుతున్నాయని గవర్నర్ ప్రసంగంలో చెప్పారని, ఎవరి జీవితాలను మార్చారని ప్రశ్నించారు. లగచర్ల, న్యాలకల్, అశోక్ నగర్‌లో రైతులను, నిరుద్యోగులను పోలీసులతో కొట్టించడం, ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం... ఇదేనా మీరు చెప్పిన ట్రాన్స్ ఫార్మింగ్ లైవ్స్ అని నిలదీశారు. ఈరోజు కూడా ఇద్దరు జర్నలిస్టులను అరెస్టు చేసి ప్రజాపాలన పేరిట పెద్ద ట్రాన్స్‌ఫర్మేషన్ చేశారని ఎద్దేవా చేశారు. ఇంక్లూజివ్ డెవలప్‌మెంట్ అంటే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కావాలని అన్నారు. అంతేగానీ కాంగ్రెస్ మంత్రులు, నాయకులు, ఢిల్లీ అభివృద్ధి కాదని వ్యాఖ్యానించారు. 20 శాతం కమీషన్లు తీసుకోవడమేనా మీరు చెప్పిన ఇంక్లూజివ్ డెవలప్‌మెంటా అని నిలదీశారు. స్వయంసేవ, ఢిల్లీ సేవలోనే రేవంత్ రెడ్డి, మంత్రివర్గం తరిస్తోందని, ఇక ప్రజాసేవ ఎక్కడ అని నిలదీశారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్చారని, తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాహుల్ గాంధీ తండ్రిది పెట్టారని ఆరోపించారు. ఇది తెలంగాణ సంస్కృతి అభివృద్ధికి చేపట్టిన చర్య అవుతుందా అని ప్రశ్నించారు. తెలంగాణను 34 లక్షల ఎకరాల నుండి కోటి ఎకరాల మాగాణంగా మార్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం సహా ఇతర ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ వల్ల సాధ్యమైనట్టు తెలిపారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి రికార్డు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని, అది మీ ఏడాదిన్నర పాలనలో సాధ్యమైందా అని ప్రశ్నించారు. రుణమాఫీ పెద్ద బోగస్ అని హరీశ్ రావు విమర్శించారు. రైతు భరోసాను రూ.15 వేల నుంచి రూ. 12 వేలకు తగ్గించారని విమర్శించారు. రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తున్నామని గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించారని అన్నారు. కనీసం ఒక్క రూపాయి అయినా ఎవరి ఖాతాల్లో అయినా పడిందా చెప్పాలని నిలదీశారు. రైతు వేదికలు కట్టిన ఘనత కూడా మీ ఖాతాలో వేసుకుంటారా? అని చురక అంటించారు. కేసీఆర్ చేసిన పనులను ఆయన సమక్షంలోనే (అసెంబ్లీలో) మీ ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. చేనేతలకు ఉన్న పథకాలను రద్దు చేశారని, కొత్త పథకాన్ని ప్రకటించినప్పటికీ, అది కూడా రుణమాఫీ, రైతు భరోసాలాగే అమలు కాకుండా ఉంటుందేమోనని అనుమానం వ్యక్తం చేశారు. బోనస్ విషయంలో అబద్ధాలు చెప్పారని విమర్శించారు. 445 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. రైతు బీమా డబ్బులు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. కృష్ణా జలాల గురించి గొప్పలు చెబుతున్నారని, కానీ ఈ నీళ్లను ఆంధ్రా దోచుకుంటుంటే కాంగ్రెస్ వాళ్లు మౌనంగా ఉండి, ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి మొదటి హామీ నెలకు రూ.2,500 ఇప్పటికీ దిక్కులేదని విమర్శించారు. కానీ దీనిని గేమ్ ఛేంజర్ అని చెప్పుకోవడం విడ్డూరమని అన్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు.55 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు అబద్ధం చెప్పించారని, కనీసం పదివేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు. జాబ్ క్యాలెండర్‌ను కాస్త జాబ్ లెస్ క్యాలెండర్ చేశారన్నారు. నిరుద్యోగ భృతి ఊసే లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. ఏటా 2 లక్షల ఉద్యోగాలు అని చెప్పి యువతను మోసం చేశారని అన్నారు. విద్యావ్యవస్థ నిర్వీర్యం చేశారని విమర్శించారు. గురుకులాల్లో 83 మంది విద్యార్థులు ప్రాణం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య శ్రీ అమలు కావడం లేదని, పోలీసు భద్రత అమలు కావడం లేదని, గొప్పలు మాత్రం చెప్పుకుంటున్నారని విమర్శించారు. బీసీల కులగణన తప్పుల తడకగా ఉందని, ఏ ప్రాతిపదికన బిల్లు పెడతారని ప్రశ్నించారు.

## ఫీజు పోరు అని పేరు పెట్టి... ఆ తర్వాత యువత పోరు అని మార్చారు

అమరావతి : వైసీపీ చేపట్టిన యువత పోరు కార్యక్రమంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సెటైర్లు వేశారు. ఫీజు పోరు అని ముందుగా పేరు పెట్టి ఆ తర్వాత యువత పోరు అని మార్చడంపై ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అసలు దేనిమీద పోరాడుతున్నారో కూడా వారికి క్లారిటీ లేదని అన్నారు. గతంలో రూ. 4,500 కోట్ల ఫీజులు బకాయి పెట్టారని... ఇప్పుడు వారే ధర్నా అంటున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలోనే కరెంట్ ఛార్జీలను పెంచారని... ఇప్పుడు మళ్లీ వాళ్లే ధర్నా అంటున్నారని దుయ్యబట్టారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఫీజు రీయింబర్స్ మెంట్, ఉద్యోగాలు, ఉపాధి కల్పనపై మాట్లాడేందుకు తాము సిద్ధమని చెప్పారు. శాసనమండలిలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణ పీజీఈసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల.. వచ్చేవారం నుంచే దరఖాస్తులు

తెలంగాణలో 2025-26 విద్యా సంవత్సరానికి వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పీజీఈసెట్)-2025 నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి తాజాగా విడుదల చేసింది. ఈ ఏడాది కూడా ఈ పరీక్షను జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) నిర్వహించనుంది. ఇందులో వచ్చిన ర్యాంకు ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలో యూనివర్సిటీలు, అఫిలియేటెడ్ ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కాలేజీల్లో.. ఏరోస్పేస్ ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్, బయోమెడికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, బయో-టెక్నాలజీ, కెమికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్, ఫుడ్ టెక్నాలజీ, మెటలర్జికల్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, నానో టెక్నాలజీ, జియో-ఇంజినీరింగ్ అండ్ జియో-ఇన్ఫర్మాటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, ఫార్మసీ, టెక్స్‌టైల్ టెక్నాలజీ.. మొత్తం 19 విభాగాల్లో ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవెల్ ఫార్మ్ డి కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. తెలంగాణ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పీజీఈసెట్)-2025కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, బీఫార్మసీ డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి. అర్హులైన అభ్యర్థులు మార్చి 17 నుంచి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. మే 19, 2025వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. రిజిస్ట్రేషన్ ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.1100, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు రూ.600 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. ఆన్‌లైన్ రాత పరీక్షలు జూన్ 16 నుంచి 19వ తేదీ వరకు నిర్వహిస్తారు. రాత పరీక్ష 2 గంటల పాటు ఉంటుంది. మొత్తం 120 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలకు సమాధానాలు గుర్తించవల్సి ఉంటుంది.

ముఖ్యమైన తేదీలు..
ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తులకు చివరి తేదీ: మే 19, 2025.
దరఖాస్తుల సవరణకు అవకాశం: మే 22 నుంచి 24 వరకు
రూ.250 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరి తేదీ: మే 22, 2025.
రూ.1000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరి తేదీ: మే 25, 2025.
రూ.2500 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరిర తేదీ: మే 30, 2025.
రూ.5000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరి తేదీ: జూన్ 02, 2025.
హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: జూన్ 7వ తేదీ నుంచి
19 సబ్జెక్టులకు రాత పరీక్ష తేదీలు: జూన్ 16 నుంచి జూన్ 19 వరకు

## మహిళా సాధికారతతోనే సమాజ అభ్యున్నతి

మహిళలను ఆర్థికంగా పైకి తీసుకురావాలనే
పట్టుదలతో సీఎం చంద్రబాబు ఉన్నారు
: ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




అమరావతి, వెలగపూడి ( జనం రిపోర్టర్ ) : (సచివాలయం): మార్చి 12 : మహిళా సంక్షేమం, భద్రత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మహిళ సామాజిక, ఆర్థిక పురోగతి సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు వివరించారు. బుధవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మహిళా సాధికారత పై సుదీర్ఘంగా మాట్లాడారు. మహిళలకు ఆస్తిలో వాటా కల్పించడం నుంచి విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించడం వరకు మహిళాభ్యుదయ కార్యక్రమాలు ఎన్నో చేసి ఫలితాలను సాధించామని గుర్తుచేశారు. తాజాగా 2025- 26 వార్షిక బడ్జెట్‌లో మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నడూ లేని విధంగా రూ.4,332 కోట్లు కేటాయించడం ద్వారా వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అంగన్‌వాడీ సెంటర్ల బలోపేతం లాంటి చర్యలతో పేద మహిళల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు. మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి అని బలంగా నమ్మి పనిచేస్తున్నామని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, సాధికారతకు సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నాం అని పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మార్కాపురంలో రికార్డు స్థాయిలో రూ.5.13కోట్లమేర లక్షకుపైగా డ్వాక్రా ఉత్పత్తులు విక్రయించారు. ఇదొక గిన్నిస్ రికార్డు. అలా సాధించిన గిన్నిస్ రికార్డును సీఎం చంద్రబాబుకు అందచేశారనీ గుర్తు చేశారు. సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈలో స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 73 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద రూ.15వేలు ఇస్తామన్నారు. ఈ మేరకు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.9,407 కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. గత వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి మహిళలను అవమానించారని దాని పర్యవసానమే 11 సీట్లకు పరిమితమై ఈరోజు శాసనసభకు కూడా రాలేని పరిస్థితికి వచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్త్రీ కంట కన్నీరు రాకుండా చేయాలని సభాముఖంగా విన్నవించారు. నందిగామ నియోజకవర్గంలో ఐదుగురు మహిళలు తోటి కోడళ్ళు తీసుకొని స్వీట్ల వ్యాపారం ప్రారంభించి నెలకు 15000 రూపాయలు సంపాదిస్తున్నారని చెప్పారు. చిన్న మొత్తంలో పచ్చళ్ళ వ్యాపారం ప్రారంభించి విజయం పొంది కుటుంబానికి ఆసరా అయ్యారని గుర్తు చేశారు. మస్తాన్వలి గ్రూప్స్ వారు వైర్లతో బట్టలు అమ్మి స్టాల్స్ కి వెళ్లి విక్రయించి సంపాదించుకునే పరిస్థితికి వచ్చారని తెలిపారు.

## అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో
## 6.7 వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వేల సందర్భంగా మున్సిపాలిటీలో ఉన్న సమస్యలపై అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని 6, 7 వార్డుల్లోసర్వే చేయడం జరిగింది. పార్టీ మండల నాయకులు బి వెంకటేష్ మాట్లాడుతూ హాస్పిటల్ ప్రక్కన డ్రైనేజీ లేక మురుగునీరు బాట పైకి వస్తున్నాయి మరియు సిసి రోడ్లు వేసి డ్రైనేజీ నిర్మించాలని అదేవిధంగా ఎర్ర గొల్ల ఇంటి వెనకాల ఉన్న డ్రైనేజీ లేక మొత్తం వాళ్ళ ఇండ్ల పక్కలకు వచ్చి నీళ్లు ఒకే దగ్గర జామ్ అవుతున్నాయి కనుక అక్కడనుండి సవరమ్మ టెంపుల్ వారికి పెద్ద డ్రైనేజీ నిర్మించాలని కోరారు. డిఎంఆర్ హాస్పిటల్ నుండి కరెంటు స్తంభాలు పాతి కరెంటు లైన్ వెయ్యాలని మరియు మంచినీళ్ల వసతి కల్పించాలని 7వ వార్డులో సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు నమాజ్ ఈద్గా ఎనక సీసీ రోడ్డు వేసి చిన్నకాడుమూరు రోడ్డుకు కల్పాలని కోరారు. మాస్తిపురం రోడ్డుకు మరమ్మతులు చేసి ప్రజలకు రాకపోకలకు ఆటో అంకం కలగకుండా రోడ్డు వెయ్యాలని వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ కూడా సరిగ్గా లేదు కరెంటు వైర్లు మార్చి కొత్త వైర్లు వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు విష్ణు శాఖ కార్యదర్శిలు కర్ణాకర్ చంటి తిరుమలి శ్రీను అంజి మల్లేష్ విష్ణు జహంగీర్ ఫయాజ్ డిసి రాజేందర్ కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

## యానిమల్ వెల్ఫేర్ సొసైటీ
## వీధి కుక్కల సంతాన ఉత్పత్తి నిరోధించే చర్యలు



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : బాపట్ల పురపాలక సంఘ కార్యాలయము కమిషనర్ ఛాంబర్ నందు ఈరోజు ఉదయం స్నే యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వారు మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ని కలిసారు.వీధి కుక్కల సంతాన ఉత్పత్తి నిరోధించే దానికి తీసుకోవలసిన చర్యలను గురించి కమిషనర్ తో చర్చించారు. రెండు మూడు రోజులలో ఈ యొక్క ప్రక్రియను ప్రారంభిస్తామని వారు కమిషనర్ కి తెలిపారు. రాజీవగాంధీ కాలనీ నందు పురపాలక సంఘం వారి ద్వారా ఏర్పాటుచేసిన వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ చికిత్సాలయము నందు ఈ ప్రక్రియను నిర్వహిస్తామని వారు అన్నారు. తద్వారా వీధి కుక్కల బెడద నుండి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీ.డి.శ్రీనివాసరావు సొసైటీ వైద్యులు పాల్గొన్నారు.

## దొంగే దొంగ అన్నట్లు ఉంది గ్లోరి యానెట్ సొపాటి,




జనం రిపోర్టర్-బాపట్ల జిల్లా:-దొంగే దొంగ అన్నట్లు ఉంది ఈరోజు జరుగుతున్న యువత పోరు... లిడాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు,అన్నారు ఈరోజు జరుగుతున్న యువత పోరును చూసి గమనించాల్సిన విషయం ఏమిటంటే మేము ఫీజు బకాయిలు చెల్లించలేకపోయాము మీరు చెల్లించండి అని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నట్టుంది. ఎందుకంటే ఒక ఇంజనీరింగ్ స్టూడెంట్ని తీసుకుంటే ఆ విద్యార్థి ప్రస్తుతం నాలుగో సంవత్సరం చదువుతున్నాడు అతని ఫీజు బాకీ నాలుగో సంవత్సరంకు మాత్రమే ఉండవలెను, ఎందుకంటే ప్రభుత్వం వచ్చి 10 నెలలు మాత్రమే అయింది కాబట్టి కానీ చదివిన రెండో సంవత్సరం, మూడో సంవత్సరంకు కూడా బకాయిలు ఉన్నాయి అంటే అది ఎవరు హయం లో చెల్లించలేదు, అది గత ప్రభుత్వ వైఫల్యం కాదా అని ఈ సందర్భంగా నేను యువత పోరు లో పాల్గొన్న ప్రతి ఒక్కరిని నేను ప్రశ్నిస్తున్నాను. ఎందుకంటే మనము ఒక విషం గురించి మాట్లాడుతున్నాము అంటే ముందుగా దాని మీద ఒక క్లారిటీ అవసరమై ఉన్నది ఆ క్లారిటీ లేకుండా ఈరోజు యువత పోరు అనేది జరుగుతుందంటే దొంగే దొంగ అన్నట్లుగా ఉంది అనుటలో ఎలాంటి సందేహం లేదు. మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటూ - విద్య వ్యవస్థలో గొప్ప పెను మార్పులు తీసుకొస్తున్న గౌరవ మంత్రివర్యులు లోకేష్ గారిని చూసి గత ప్రభుత్వం వారు భయంతో మాత్రమే యువత పోరుని చేస్తుందని ఈ సందర్భంగా గమనించగలరు. గత డిసెంబర్ నెలలో మొదటి విడతగా ఫీజు బకాయిలు చెల్లించిన విషయం మర్చిపోయారా, ఫీజు బకాయి విషయంలో ప్రభుత్వం విద్యాసంస్థల యాజమాన్యాలకు విద్యార్థులను ఇబ్బంది పెట్టవద్దని చెప్పిన సంగతి మర్చిపోయారా అని ఈ సందర్భంగా అడుగుతున్నాము. ఇలాంటి విషయాలు పక్కన పెట్టి ప్రభుత్వం తో కలిసి సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు.

# పారదర్శకంగా భూముల రీ సర్వే....

గత ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో అక్రమాలు
వైసీపి ప్రభుత్వ భూ అరాచకాలపై గ్రామ సభలు
భూ యజమానులకు న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు
క్యూఆర్ కోడ్, యూనిక్ ఐడి నెంబర్లతో పాసు పుస్తకాలు
రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : ప్రజల ఆశయాలకు అనుగుణంగా కూటమి భూముల రీ సర్వేకు శ్రీకారం చుట్టిందని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. భూముల రీ సర్వేపై శాసనసభ సమావేశాలలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం పేదల, అసైన్డ్ భూములను దోచుకోవాలనే ఉద్దేశంతో 6688 గ్రామాలలో భూముల రీ సర్వే నిర్వహించిందని చెప్పారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమాలను వెలికి తీసేందుకు గ్రామ సభలు నిర్వహించామన్నారు. గ్రామ సభ్యుల ద్వారా 2,79,712 ఫిర్యాదులు స్వీకరించామన్నారు. గత పాలకులు తమ అనునాయులకు భూములను అంటగట్టే దురుద్దేశంతో తప్పులు తడకగా రీ సర్వే నిర్వహించిందని ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారం కోసం కూటమి సర్కార్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వచ్చిన ఫిర్యాదులలో 98 శాతం అనగా 2,74, 327 అర్జీలను పరిష్కరించామని తెలిపారు జాయింట్ ఎల్పీఎం లలో ఏర్పడిన సమస్య కారణంగా భూ యజమానులు, భూములను మ్యుటేషన్ చేసుకునేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని చెప్పారు. ఒకే ఎల్పీఎం లో వేర్వేరు భూ యజమానులు ఉండడంతో వారిని వ్యక్తిగత ల్యాండ్ పార్సిల్స్ గా సబ్ డివిజన్ చేసేంత వరకు తమ ఆస్తులను మ్యుటేషన్ లేదా రిజిస్ట్రేషన్ చేయించడానికి అవకాశం లేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. జాయింట్ ఎల్పీఎం లను విడగొట్టి రిజిస్ట్రేషన్ కు అనుకూలంగా మార్చేందుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ సబ్ డివిజన్ సిటిజన్ సర్వీసులను ప్రవేశపెట్టామన్నారు. సబ్ డివిజన్ చేసుకునే భూ యజమానులకు జనవరి నుండి ఆరు నెలల పాటు ఫీజు నుండి మినహాయింపు నిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. భూ యజమానులు ఇబ్బంది లేకుండా తమ భూములను సబ్ డివిజన్ చేయించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూ యజమానుల కోరిక మేరకు సరిహద్దు తప్పులను సరిచేసేందుకు గాను బీఎస్ఓ 34 పేరా నెంబర్ 8 లో వీలు కల్పించబడిందన్నారు. ఇప్పటివరకు సబ్ డివిజన్ కోసం 85,571 దరఖాస్తులు రాగా 69,142 దరఖాస్తులను పరిష్కరించామన్నారు. ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల కారణంగా ప్రస్తుతం రైతులు, భూయజమానులు తమ భూములను రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. భూముల రీ సర్వే అంతా తప్పుల తడకగా మారటంతో భూ విస్తీర్ణం, సరిహద్దు, పేర్లు దిద్దుబాటు, భూ వర్గీకరణ సమస్యలపైన భూ యజమానులు అసంతృప్తివ్యక్తం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం భూముల రీ సర్వేను తిరిగి ప్రారంభించిందని, అయితే ఈసారి ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ గా ఎన్నుకొని రీ సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో 250 ఎకరాలకు ఒక బ్లాక్ గా చేసి, ప్రతి బ్లాక్ కు అధికారులను కేటాయించి రోజుకు 20 ఎకరాల మేరకే రీ సర్వే చేయిస్తున్నామని చెప్పారు. రీ సర్వే చేసే ముందు ఆ భూమికి సరిహద్దులో ఉన్న భూ యజమానులందరికీ నోటీసులు ఇచ్చి వారి సమక్షంలోనే రీ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక బ్లాక్ లో ఉన్న భూ యజమానులందరికీ వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసి అందరికీ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేస్తున్నామని చెప్పారు. స్థానికంగా నివాసముండని భూ యజమానుల విషయంలో వాట్సాప్ కాల్ లేదా వీడియో మెసేజ్ ద్వారా వారికి సమాచారాన్ని పంపి వారి సమ్మతి తీసుకోవడం మరియు సర్వే సమయంలో వారి ప్రతినిధిని నియమించుకునే అవకాశాన్ని కల్పించి వీడియో కాల్ ద్వారా భూముల రీ సర్వే పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి రైతులకు ఇచ్చే పాస్ పుస్తకాలలో క్యూఆర్ కోడ్ ప్రత్యేక యూనిట్ ఐడి నంబర్తో దాదాపు 21 లక్షల నూతన పాస్ పస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు.

# రక్షిత మంచినీటి ట్యాంకుల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వండి

: ఎప్పటికప్పుడు నీటి నాణ్యత పరీక్షలూ నిర్వహించాలి
ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకూడదు
: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, మార్చి 12 ( జనం రిపోర్టర్ ) : : జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య అనేది ఉండకూడదని.. రక్షిత తాగునీటి పథకాల ట్యాంకుల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ నందిగామ నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా విస్తృతంగా పర్యటించారు. తొలుత నందిగామ మండలం, అంబారుపేట గ్రామంలో రక్షిత మంచినీటి పథకం ట్యాంకును పరిశీలించారు. ట్యాంకులను ఎన్ని రోజులకు ఒకసారి శుభ్రం చేస్తున్నారని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ప్రశ్నించారు. ప్రజారోగ్య భద్రతతో ముడిపడియున్నందున తప్పనిసరిగా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. గ్రామంలోని బోరును పరిశీలించి, నీటిని తాగి పరిశీలించారు. అనంతరం మండలంలోని అడవిరావులపాడు గ్రామంలో పర్యటించారు.



గ్రామంలోని రక్షిత మంచినీటి పథకం ట్యాంకులను పరిశీలించారు. నీటి వనరులకు సంబంధించి ఫ్లషింగ్ లేదా పూడికతీత, బోరుబావులు, ఇతర బావులను లోతు చేయడం వంటి పనులు ఇంకా ఏవైనా పెండింగ్ ఉంటే యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి, నీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి నాణ్యత పరీక్షలూ నిర్వహించాలని ఆదేశించారు. నీటి ఎద్దడి ఉన్న ఆవాసాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

### అనాసాగరం రైతుల సమస్యను పరిష్కరించండి:

నందిగామ పురపాలక సంఘం శివారు అనాసాగరం గ్రామ రైతులు.. కలెక్టర్‌ను కలిసి వరి పంటకు సాగునీటి విడుదలకు విజ్ఞప్తి చేశారు. నవాబుపేట చెరువు కింద తమ గ్రామానికి చెందిన సుమారు 150 ఎకరాల్లో వరి పంట వేశామని, ప్రస్తుతం పంట పొట్ట దశలో ఉండగా చెరువు నుండి నీళ్లు వదలడం లేదని తెలిపారు. కాకుల పొన్నవరం నుంచి శనగపాడు సప్లయ్ ఛానల్ ద్వారా సరఫరా నిలిచిపోవడం, మునేరులో చుక్కనీరు లేకపోవడం తదితరాల వల్ల మరో 400 ఎకరాలకు నీటి సమస్య ఏర్పడిందని వివరించారు. స్పందించిన కలెక్టర్.. ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి అనాసాగరం గ్రామ రైతుల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు.క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ లక్ష్మీశ వెంట నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ విద్యాసాగర్, నందిగామ తహసీల్దార్ ఎన్.సురేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, స్థానిక అధికారులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏఆర్ఎస్ఐ సతీమణికి ఫ్లాగ్ ఫండ్,

విడో ఫండ్ చెక్ లను అందజేసిన బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి.
అంకిత భావంతో విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బంది మరణించడం బాధాకరం
పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం జిల్లా ఎస్పీ తుషార్ డూడి.



జనం రిపోర్టర్ - బాపట్ల జిల్లా:-పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటామని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఏఆర్ ఎస్ఐ ఎమ్.సంపూర్ణ రావు మృతి చెందినారు. వారి సతీమణి మార్తమ్మకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఫ్లాగ్ ఫండ్, విడో ఫండ్ చెక్ లను జిల్లా ఎస్పీ స్వయంగా అందజేసినారు.బాపట్ల జిల్లా ఏఆర్ విభాగంలో ఎస్ఐ గా విధులు నిర్వహించే ఏఆర్ఎస్ఐ 1626, ఎమ్.సంపూర్ణ రావు 1991 సం.లో కానిస్టేబుల్ గా నియమితులయ్యారు. ది:10.01.2025 న విధులకు వెళుతూ చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 216 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందినారు. వారి సతీమణి మార్తమ్మకు విడో ఫండ్ రూ.50,000/-, ఫ్లాగ్ ఫండ్ రూ. 25,000/- ల చెక్కు లను జిల్లా ఎస్పీ స్వయంగా అందజేసినారు.ఈ సందర్భంగా ఏఆర్ఎస్ఐ సతీమణి, వారి పిల్లలతో ఎస్పీ మాట్లాడారు. వారి పిల్లల చదువుల గురించి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. అటువంటి వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. మనం అందరం ఒక పోలీసు కుటుంబమని ఏదైనా సమస్య వచ్చిన, ఏ సహాయం కావాలన్నా తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. వాటిపై తక్షణం స్పందించి ఆ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసరావు, బి సెక్షన్ సూపర్డెంట్ కే రాధిక ఇతర అధికారులు ఉన్నారు.

## జగన్మోహన్ రెడ్డి పేరు వింటే గుర్తొచ్చేది చెప్పాడంటే చేస్తాడంతే..
## చంద్రబాబు నాయుడు పేరు వింటే గుర్తొచ్చేది మోసం, దగా...



అనంతపురం ( జనం రిపోర్టర్ ) : వైఎస్ఆర్సీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి వైయస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో చేపట్టిన “యువత పోరు” కార్యక్రమంలో ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొన్నారు.ముందుగా జిల్లా పరిషత్ దగ్గర ఉన్న వైయస్సార్ విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వైయస్సార్సీపి శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.సాంబశివారెడ్డి కామెంట్స్......కూటమి ప్రభుత్వం ఎలక్షన్స్ మేనిఫెస్టోలో విద్యార్థులకు, నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసింది.విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా మరియు నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో, నిరుద్యోగ భృతి ఇవ్వడంలో విఫలమైందన్నారు.రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేసి హామీల నెరవేర్చకుండా ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని కాలయాపన చేస్తున్న చంద్రబాబు నాయుడు.ప్రజల పక్షాన ప్రశ్నిస్తే పరిపాలన పక్కన పెట్టి అరెస్టులు చేస్తారు.. విద్యార్థుల సమస్యలను గాలికి వదిలిపెట్టిన కూటమి ప్రభుత్వం.కొత్తగా పిల్లలకు యూనిఫామ్ మారుస్తున్నారు. వాటి మీద పెట్టిన దృష్టి నాడు- నేడు పనులు మీద ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు.మీరు పథకాల పేర్లు మార్చినంత మాత్రాన జగనన్న చేసిన మంచిని ప్రజల గుండెల్లో నుంచి తీసివేయలేరు.జగనన్న గత ఐదు సంవత్సరాలలో ఫీజు రీయంబర్స్మెంట్ ప్రతి మూడు నెలలకు ఒకసారి క్యాలెండర్ ప్రకటించి నెరవేర్చిన ఘనత కేవలం జగనన్నకు మాత్రమే దక్కుతుంది.ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర సచివాలయాల్లో 1,25,000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగనన్న మాత్రమే.విద్యార్థులకు, నిరుద్యోగ, యువతీ యువకులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

# మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి

## రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారుల సిబ్బంది పనితీరుకు బేష్...

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా....




రామగుండ: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 12. రామగుండం పోలీస్ కమిషణరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా, మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ను నూతన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ను కమిషనర్ సందర్శించి ముందుగా పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల వివరాలతో పాటు పోలీస్ స్టేషన్ నిర్వహణ, విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణ కోసం చేపడుతున్న చర్యలు, రౌడీ షీటర్ల బైండోవర్లు, కౌన్సిలింగ్ మొదలైన విషయాలను పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... పోలీస్ అధికారులతో, సిబ్బందితో మాట్లాడి పనితీరు గురించి తెలుసుకోవడం జరిగింది. పోలీస్ కమిషనర్ లో సగం భాగానికి పైన మంచిర్యాల జోన్ విస్తరించబడి ఉంది. అందులో మంచిర్యాల పట్టణం కీలకమైన ప్రాంతం ఇక్కడ ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు, శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ విషయంపై అధికారులతో మాట్లాడడం జరిగింది. ప్రజలకు ఉత్తమైన, పారదర్శకత తో చట్ట బద్దత తో ఉత్తమ సేవలు అందించడం పై చర్చించడం జరిగిందన్నారు. మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసేది ఏమనగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ శాఖ బాధ్యతాయుతంగా ఉంటాము. నిన్న రాత్రి రామగుండం, గోదావరిఖని ప్రాంతంలో తనిఖీ చేయడం జరిగింది, పెట్రో కార్ సిబ్బందిని తనిఖీ చేసి అలర్ట్ చేయడం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పారిశ్రామిక ప్రాంతం ఎక్కువగా ఉంది రాత్రి సమయం లో డ్యూటీ లకు వెళ్లే వాళ్లు, ఇతర వ్యాపారం నిమిత్తం బయట తిరుగుతూ ఉంటారు కనుక ప్రజల సేఫ్టీ అండ్ సెక్యూరిటీ కొరకు మా ఆఫీసర్స్ కూడా ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. రామగుండం పోలీస్ కమిషనరేట్ కి మంచి పేరుంది, అధికారులకు సిబ్బందికి మంచి పనితీరు చేస్తారని దానితో ప్రజలకు మంచి పేరు ఉంది. అధికారులు సిబ్బంది అందరు సమన్వయంతో మంచి టీమ్ లాగా పని చేస్తూ, ప్రజలకు మంచి సర్వీస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్, పట్టణ ఇన్స్ పెక్టర్ ప్రమోద్, మైలా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే నరేష్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# 10వ తరగతి విద్యార్థులకి పరీక్షా పాడ్స్ పంపిణి




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్‌పర్తి నగరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకి మేకల వంశవేదిక అధ్యక్షుడు యుగేందర్ ఆద్వర్యంలో హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాలలో బాల,బాలికలకి పరీక్షపాడ్స్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా బీఆర్ఎస్ హసన్‌పర్తి 66వ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ హాజర్కై ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులకి ఉడుతాభక్తిగా నూతన ఉత్సాహాన్ని కలుగచేస్తు 10వతరగతి విద్యార్థులకి మంచి ప్రోత్సాహాన్ని, ఉత్సాహాన్ని అందించిన మేకలవంశవేదిక సభ్యులని అభినందించారు. విద్యార్థులు మంచి గ్రేడ్ మార్కులు సాదించి పాఠశాలకి తల్లిదండ్రులకి గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి, మంచి పేరు ప్రఖ్యాతలు,సాదించి ఉన్నతమ్మైన విద్యార్థులుగా అందరిమన్ననలు పొంది ఆదర్శంగా నిలువాలని వారు కోరారు. పాఠశాలలకి,విద్యార్థులకి నా వంతు సహాయసహకారలు అందించే ప్రయత్నం చేస్తామని వారు అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుమాదేవి,విజయలక్ష్మీ,ఫిజికల్ డైరక్టర్స్ ఉపాధ్యాయులు శీలంపార్ధసారధి,వాసుదేవరావు,బోనగిరి రాములు,ఎన్.ఎస్ ఫౌండేషన్ సభ్యులు గోడిశాల రవిప్రసాద్,ఇమ్మడి రాజేందర్,పుల్ల నరేష్,జన్ను సంతోష్,వేల్పుల సాయి,మేకలవంశవేదిక ప్రదాన కార్యదర్శి హరిశంకర్,కోశాదికారి శోభన్,ఉపాధ్యక్షులు రమేష్,కార్యదర్శి సిద్దార్థ,కార్యవర్గ సభ్యులు రాజేందర్ గార్లతో తదితర నగర పురప్రముఖులు పాల్గొన్నారు.




# గృహ నిర్మాణం వ్యయం పెంపుపై మండల కూటమి నాయకులు హర్షం



రాజవొమ్మంగి, ( జనం రిపోర్టర్ ) : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, లబ్బర్తి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు,రాజవొమ్మంగి సర్పంచ్ రమణి అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పెద్దిరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి,గృహ నిర్మాణ శాఖామాత్యులు పవన్ కళ్యాణ్,రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ లకు గృహ నిర్మాణ పనులకు గిరిజనులైన పిటిజిలకు లక్ష రూపాయలు,మిగతా గిరిజనులకు 75 వేల రూపాయలు,ఎస్సీ,బీసీ లకు 50 వేల రూపాయలు పెంచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు గృహ నిర్మాణ పనులకు వ్యయం పెంపుపై హర్షం వ్యక్తంచేశారు ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు,జెట్టి మధు శేఖర్,చెక్కా లోవరాజు,అప్పారావు,గోపి తదితరులు పాల్గొన్నారు

# మైనర్ బాలికను మోసగించిన వ్యక్తిపై పోక్సోకేసు నమోదు.సిఐ ఎన్ సన్యాసినాయుడు

**రాజవొమ్మంగి, మార్చి 12 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి గ్రామానికి చెందిన చిత్తారపు రాంబాబు (24)అనే వ్యక్తి ఇంటర్మీడియేట్ చదువుతున్న మైనర్ బాలికను ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి పెండ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించిన నేపథ్యంలో సోమవారం రాజవొమ్మంగి పోలీసు స్టేషన్లో మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిఎన్ఎస్,పోక్సోచట్టం క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ సన్యాసినాయుడు తెలియచేసారు ఈ కేసు దర్యాప్తులో రాజవొమ్మంగి ఎస్ఐ నరసింహమూర్తి,సిబ్బంది ఉన్నారు**

# విద్యార్థులకు స్కాలర్ షిప్ లు పంపిణీ..



పొన్నూరు మార్చి 12. జనం రిపోర్టర్:పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు అవ్వారు ఆదెమ్మ తమ ఆస్తులను దానం చేయడం మరువలేనిదని మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అవ్వారు ఆదెమ్మ వర్ధంతి కార్యక్రమం బుధవారం పాత పొన్నూరు లోని అవ్వారు ఆదెమ్మ సత్రం ప్రాంగణంలో అనువంశిక ధృష్టి అవ్వారు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంతో ముందు చూపుతో పేదలవిద్యను ప్రోత్సహించే విధంగా అవ్వారు ఆదెమ్మ ట్రస్ట్ ఏర్పాటు చేయడం ఎందరికో ఆదర్శ నీయమన్నారు. ఎప్పుడైతే స్త్రీలు విద్యను అభ్యసిస్తారో ఆ సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. అన్ని దానాల్లో కన్నా విద్యా దానం గొప్పదన్న విషయం అర్థం చేసుకున్న అవ్వారు ఆదిమ్మ సత్రం నిర్వాహకులు విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అమోఘం అన్నారు .అవ్వారు ఆదెమ్మ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పేద విద్యార్థులకు రూ. 50 వేల స్కాలర్షిప్ లతోపాటు 300మంది విద్యార్థులకు పుస్తకాలు ,పాఠ్య సామాగ్రి, 500 మందికి అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. అవ్వారు ఆదెమ్మ సత్రం ట్రస్ట్ వారసులు అవ్వారు వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా అవ్వారు ఆదెమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈవో భవానీ ప్రసాదరావు, బాపనపల్లి ప్రభాకర్ లక్ష్మీ ప్రసాద రావు, హేమ సుందర్ గుప్తా, బసవరాజు జయశంకర్, కె కృష్ణ సాయి, సత్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ తెలుగు శాఖ అధిపతిగా మామిడి లింగయ్య



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం శాఖాధిపతిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డా మామిడి లింగయ్యకి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షులు డా బండి రజిని కుమార్

# జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ని, మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్టిపిసి సిఎం డి గురుదీప్ సింగ్...




రామగుండ ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 12.బుధవారం ఢిల్లీలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ని, మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్టిపిసి సిఎం డి గురుదీప్ సింగ్. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ..ఎన్టిపిసి భూనిర్వస్థితుల ఉద్యోగాలు వెంటనే కల్పించాలని, ఎస్సి, ఎస్టీ




ఎగ్జిక్యూటివ్ ప్రమోషన్స్ లో అధిక శాతం ఇవ్వాలని,ఎన్టిపిసి ప్రభావిత గ్రామాలు అభివృద్ధి కొరకు సిఎస్ఆర్ ఫండ్స్ నిధులు డెవలప్మెంట్ కు ఉపయోగించాలని,కాంట్రాక్ట్ కార్మికుల నియమాకాలలో కాంట్రాక్టర్లు చేస్తున్న అవినీతిని అరికట్టే విధంగా, అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని, లక్షలాది రూపాయలు అవినీతి జరుగుతుందని. సిఎండి తో చర్చించడం జరిగింది. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన స్కిల్ డెవలప్మెంట్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా అవసరమైన ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం, కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగం నియామకాలు చేపట్టడం కొరకు ఎన్టిపిసి లో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. ఈ విషయాలపై సభ్యులు రాంచందర్ ,ఎన్టిపిసి సిఎండి తో చర్చించడం జరిగింది.

# రాజవొమ్మంగిలో ఘనంగా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఆవిర్భావ దినోత్సవం



రాజవొమ్మంగి, ( జనం రిపోర్టర్ ) : :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ జెండా ఆవిష్కరించారు జై వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో వైకాపా ప్రజాప్రతినిధులు,నాయకులు మాట్లాడుతూ నాడు వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేసారు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా నాడు పరిపాలన సాగిందని కొనియాడారు అనంతరం స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ,జిల్లా నాయకులు దాట్ల వెంకటేష్ రాజు,జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ,జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బొడ్డు వెంకటరమణ,యువజన అధ్యక్షులు నాగులపల్లి కుశరాజు,మండల ఉపాధ్యక్షులు కనిగిరి దుర్గాప్రసాద్,కో ఆప్షన్ మెంబర్ అడపా కామేష్,సింగిరెడ్డి రవి,కనిగిరి వీరబాబు,ఆధ్యా రమేశ్,వార్డ్ మెంబర్ వాడపల్లి లక్ష్మి,గుండేపల్లి జీవా,సాయి,అడిగర్ల గజ్జియ్య,అడ్లబోయిన నూకరాజు,అనపర్తి నాగు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులకు పదిలక్షల పరిహారం అందించాలి

## కూటమి ప్రభుత్వం వచ్చినా కాంటూరు లెక్కలు దేనికి....?

## చంద్రబాబు వాగ్దానం అమలు ఏది..?ముంపు మండలాల్లో నీటి ఎద్దడిని అరికట్టండి




వేలేరుపాడు ( జనం రిపోర్టర్ ) : పోలవరం నిర్వాసితులు అన్నీ రకాలుగా నష్ట పోతున్నారని, వారికి పరిహారం త్వరగా ఇప్పించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, కోటరామచంద్రాపురం ఐటీడీఏ పీవో కార్యాలయం వద్ద 18 సంవత్సరాలు నిండిన పోలవరం ముంపు నిర్వాసిత యువతకు కటాఫ్ తేదీ లేకుండా తరలించే నాటికే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, వేలేరుపాడు , కుక్కునూరు మండలాల్లో 45.72 కాంటూర్లో ఉన్న గ్రామాలను తిరిగి 41.15లో తీసుకొని ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, అయినా కూటమి ప్రభుత్వం వచ్చాక కాంటూరు లెక్కలు ఉండవని చంద్రబాబు 2022 గోదావరి వరదలకు వచ్చినప్పుడు అన్నారని కానీ వారి ప్రభుత్వం వచ్చినా కాంటూరు లెక్కలు ఏంటని ప్రభుత్వాన్నీ ప్రశ్నించారు,మేడేపల్లి , రామవరం గ్రామ పంచాయతీల గ్రామాలలో ఏర్పడిన తీవ్ర మంచి నీటి సమస్యను పరిష్కరించాలని ఎన్ని నెలలుగా కోరుతున్నా పట్టించుకునే నాదుడే లేడన్నారు, ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా ప్రదర్శన నిర్వహించారు, మరియు ధర్నా అనంతరం పీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు .ఈసందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్,కే గౌస్ మాట్లాడుతూ 41.15కాంటూర్, నిర్వాసితుల కు గత వైసీపీ ప్రభుత్వం ,పది లక్షల రూపాయలు పరిహారం అందించాలనే ఉద్దేశంతో అసెంబ్లీలో జీ వో ఒకటి పాస్ చేసిందని కానీ ఆ ప్రభుత్వం దానిని అమలు చేయకుండా అన్యాయం చేసిందని దుయ్యాబట్టారు, ఈ కూటమి ప్రభుత్వం అయినా ఆ జీ వో ని జారీ చేసి నిర్వాసితులను ఆదుకోవాలన్నారు, పది లక్షలు ఇవ్వాల్సి ఉండగా,6.36, 6.86లక్షల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. నాన్ రెసిడెన్షియల్ గా పేర్కొని తొలగించిన వారి పేర్లను అర్హుల జాబితా లో చేర్చి ఆర్ అండ్ ఆర్ పరిహారం అందించాలన్నారు, మరియు భూమికి భూమి తీసుకున్న వారిభూములను, వేరేవారి పేర్లపై మార్చే ప్రయత్నం ఆపాలని, పెద వాగు తెగిన గండి ని త్వరిత గతిన పూడ్చాలని, పెద వాగు లో నీళు ్ళ ఇంకిపోయి పశువులకు నీరు, ప్రజలకు మంచినీరు దొరకని పరిస్థితి అని వెంటనే ఆ సమస్యలన్నీ పరిష్కరించకపోతే నిరవధికంగా ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ జిల్లా, డివిజన్, మండల నాయకులు సిరికొండ రామా రావు, గడ్డాల ముత్యాల రావు,వీరాస్వామి, జంగారెడ్డి గూడెం డివిజన్ పార్టీ కార్యదర్శి సోయం చందర్ రావు,మేడే పల్లి సర్పంచ్ కే,రాంబాబు, కే కల్లయ్య,ఎమ్,మల్లేష్,టీ, సీతా,మున్ని, ప్రశాంత్ , సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు నీటి ఎద్దడి లేకుండా జాగ్రత్తలు పాటించాలి







పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు మండలం లో బుధవారం బ్రాహ్మణ కోడూరు ,వెల్లలూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య , రైతు సేవా కేంద్రం సిబ్బంది మినుము ,పెసర ,జొన్న ,మొక్కజొన్న పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రస్తుతం ఉన్న పరిస్థితులను గురించి రైతులతో మాట్లాడారు. కీలక దశలో ఉన్న అన్ని పంటలకు నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని నీటి తడిని దగ్గరగా ఇవ్వాలని రైతులకు తెలియజేశారు. పొన్నూరు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న భూమి ఉన్న రైతు పిఎం కిసాన్ ఆర్థిక సహాయం పొందుట కొరకు అవసరమైన ఫార్మర్ రిజిస్ట్రేషన్ నంబర్ ని పొందాలని అవగాహన కల్పించారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు లింక్ అయినా ఫోన్ నెంబర్ తీసుకొని రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య, బ్రాహ్మణ కోడూరు టిడిపి పార్టీ నాయకులు సౌపాటి వెంకట్రావు,రైతు సేవ కేంద్రం సిబ్బంది అశ్విని, సురేష్ బాబు రైతులు హాజరయ్యారు.

# ప్రభుత్వ పరిశీలనలో జర్నలిస్టులకు నివేసిన స్థలాలు

రేపల్లె ( జనం రిపోర్టర్ ) : **జర్నలిస్టులకు నివేసిన స్థలాల ఏర్పాటు అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. శాసనసభ సమావేశాలలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని హడావిడి చేసి మోసం చేశారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం నవంబర్ 11, 2023 వ సంవత్సరంలో రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులకు నివేశన స్థలాలు మంజూరు చేస్తామంటూ జీవో 535 ను జారీ చేసిందని వివరించారు. అయితే ప్రభుత్వం సేకరించిన భూమి ఖరీదులో 40 శాతం జర్నలిస్టులు భరించాలనే నిబంధనను పొందుపరిచారని చెప్పారు. సామాన్య జర్నలిస్టులకు ఉచితంగా అందించాల్సిన నివేశన స్థలాలను కఠినమైన నిబంధనలను, ఆంక్షలు విధించి మోసం చేశారని ఆరోపించారు. 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జర్నలిస్టుల పట్ల సానుకూలంగా వ్యవహరించారని గుర్తు చేశారు. సకాలంలో అక్రిడేషన్ కార్డులు మంజూరు, జర్నలిస్టులకు ప్రమాద భీమా ఏర్పాటు, జర్నలిస్టు కుటుంబంలో చదువుకునే పిల్లలకు పాఠశాల, కళాశాలలో రాయితీ తదితర అంశాలను తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వ పాలనలో భాగస్వాములుగా వ్యవహరిస్తూ నిస్వార్థంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అయితే జర్నలిస్టులకు నివేశన స్థలాలు మంజూరు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. ఏ మండల కేంద్రంలో పనిచేసే విలేఖరికి అదే మండల కేంద్రంలో నివేశన స్థలాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రేషన్ కార్డ్ ఆధారంగా జర్నలిస్టులు పనిచేస్తున్న మండల కేంద్రాలను గుర్తించి నివేశన స్థలాలు మంజూరు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ న్యాయం చేస్తుందని భరోసా కల్పించారు.**

## ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులకు అవగాహన అవసరం
## యూనియన్ బ్యాంకు మేనేజర్ శివశంకర్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన అవసరమని అమరచింత యూనియన్ బ్యాంక్ మేనేజర్ శివశంకర్ అన్నారు. యూనియన్ బ్యాంకు వారోత్సవాల్లో భాగంగా మండలంలోని మస్తిపురం జిల్లా పరిషత్ హైస్కూల్ లో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మేనేజర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి విద్యార్థికి బ్యాంకు ఖాతాలు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలన్నారు. బ్యాంకులో వివిధ రకాల ఖాతాల గురించి, వాటి ఉపయోగం గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం వెంకటన్న విద్యార్థులు ఉపాధ్యాయ బృందం బ్యాంకు మేనేజర్ ను శాలువా పూలమాలతో సన్మానించారు.

## మేము పేద వాళ్లగా పుట్టాడమే
## మా పాపమా? ధనవంతులకే అన్ని సౌకర్యాలు

రామగుండం ( జనం రిపోర్టర్ ) : కార్పొరేషన్ పరిధిలోని రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీ, పీకే రామయ్య కాలనీలో గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అసెంబ్లీ ఎలక్షన్ ప్రచార సమయంలో రెండో డివిజన్ లో పర్యటించి గత పాలకుల నిర్లక్ష్యానికి ఎలాంటి అభివృద్ధికి నోచుకోని రెండవ డివిజన్ ను దత్త తీసుకొని అభివృద్ధి చేస్తామని మాట ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట తప్పకుండా ఎమ్మెల్యే గారు ప్రత్యేక శ్రద్ధ చూపుతు మునిసిపల్ అధికారులకు ఎప్పటికప్పుడు రెండోవ డివిజన్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించగా డివిజన్ ను సందర్శించి ఇందిరమ్మ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉన్నా 24 గల్లీలను అధికారులు గుర్తించి సీసీ రోడ్డు వేస్తామని జనవరి నెలలో పనులు ప్రారంభం చేశారు కొన్ని గల్లీలల్లో సీసీ రోడ్లు తో పాటు పీకే రామయ్య కాలని మెయిన్ రోడ్డు ఎంతో అద్భుతంగా వేయడం జరిగింది పెద్దపల్లి యువ కలెక్టర్ కోయ హర్ష గారి సూచనతో రెండోవ డివిజన్ పీకే రామయ్య కాలనీ ఇందిరమ్మ కాలనీ బాగుపడుతుందని ప్రజలందరూ సంతోషపడుతున్న తరుణంలో నరదృష్టి తగిలిందో ఏమో తెలియదుగానీ రోడ్లు పనులు మధ్యలో ఆపేసి సదర్ కాంట్రాక్టర్ వెళ్లిపోయారని డివిజన్ ప్రజలు కన్నీటి పర్వతం అయ్యారు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ యువకులు కావడం మా పరిస్థితులు అర్థం చేసుకొని మా డివిజన్ బాగు చేస్తారని మేము అందరం చాలా ఆనంద పడ్డామని పోయిన నెల14 వ తేదీన పనులను ఆపేసి గోదావరిఖనిలో పెద్దపెద్ద కోటేశ్వరులు నివసించే ప్రాంతాలలో రోడ్లు వేస్తున్నారని మాకు గత 20 సంవత్సరాల నుండి బురదలో కాలం ఎల్లదిస్తూ వస్తున్నామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష గారు మా కష్టాలు తిరుస్తున్నారని ఆనందపడుతుండగానే మా ఆనందం కొద్దిరోజులు మాత్రమే ఉన్నాయని మా కాలనీలో వర్షాకాలం వస్తే ఎమర్జెన్సీ అంబులెన్స్ కూడా మా గల్లీలకు రాలేని పరిస్థితి చీకటి పడితే విధి లైట్లు లేక విషపురుగులతో మేము పోరాటం చేస్తూ దినదిన గండంగా బ్రతుకుతున్నామని విద్యుత్ స్తంభాలు,కొన్ని గల్లీలో వేశారు,మేము ఆటో నడుపుకుంటే గాని మా ఇల్లు గడువని పరిస్థితిలో ఉన్నామని విద్యుత్ సౌకర్యం, నీళ్ల సౌకర్యం లేక పోవడంతో మేము నెలకు 4000 వేల రూపాయల కిరాయి చెల్లించి అద్దె ఇంట్లో ఉంటున్నామని దయచేసి కలెక్టర్ గారు జోక్యం చేసుకుని మా ఆటో కాలానికి విద్యుత్ పోల్స్ మరియు మిషిన్ భగీరథ నీటి సౌకర్యాలు కల్పించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష గారిని ఆటో కాలని ప్రజలు కోరారు,దయచేసి కలెక్టర్ గారు స్పందించి సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఇందిరమ్మ కాలనీలో,రోడ్లు పూర్తి కానీ గల్లీలు ఇంకా 13 ఉన్నాయని ఆ గల్లీల్లో సిసి రోడ్లు వేసి మాకు రవాణా సౌకర్యం కల్పించాలని ఇందిరమ్మ కాలని ప్రజలు కోరుతున్నారు ,మరియు ఆటో కాలనీలో సుమారుగా 14 నూతన విద్యుత్ స్తంభాలు వెయ్యాల్సి ఉందని మునిసిపల్ అధికారులు వచ్చి సర్వే చేసి మార్కింగ్ చేసి వెళ్లారు ఇప్పటి వరకు రాలేదని దయచేసి ఈ విషయంలో కూడా చొరవ తీసుకొని మా కాలనిలో నూతన విద్యుత్ పోల్స్ వేసి మా పేద జీవితాల్లో వెలుగు నింపాలని కలెక్టర్ గారిని వేడుకుంటున్నామని రెండోవ డివిజన్ ప్రజలు అన్నారు

## ధనవంతులకే అన్ని సౌకర్యాలు...!
## మేము పేద వాళ్లగా పుట్టాడమే మా పాపమా...?

రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 12. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీ, పీకే రామయ్య కాలనీలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అసెంబ్లీ ఎలక్షన్ ప్రచార సమయంలో రెండో డివిజన్ లో పర్యటించి, గత పాలకుల నిర్లక్ష్యానికి ఎలాంటి అభివృద్ధికి నోచుకోని రెండవ డివిజన్ ను దత్త తీసుకొని, అభివృద్ధి చేస్తామని మాట ఇవ్వడం జరిగింది, ఇచ్చిన మాట తప్పకుండా ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతు మునిసిపల్ అధికారులకు ఎప్పటికప్పుడు రెండోవ డివిజన్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించగా, డివిజన్ ను సందర్శించి ఇందిరమ్మ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉన్నా 24 గల్లీలను అధికారులు గుర్తించి, సీసీ రోడ్డు వేస్తామని జనవరి నెలలో పనులు ప్రారంభం చేశారు. కొన్ని గల్లీలల్లో సీసీ రోడ్లు తో పాటు పీకే రామయ్య కాలని మెయిన్ రోడ్డు ఎంతో అద్భుతంగా వేయడం జరిగింది.పెద్దపల్లి యువ కలెక్టర్ కోయ హర్ష సూచనతో రెండోవ డివిజన్ పీకే రామయ్య కాలనీ, ఇందిరమ్మ కాలనీ బాగుపడుతుందని ప్రజలందరూ సంతోషపడుతున్న తరుణంలో,ఏ నరదృష్టి తగిలిందో ఏమో తెలియదుగానీ రోడ్లు పనులు మధ్యలో ఆపేసి, సదర్ కాంట్రాక్టర్ వెళ్లిపోయారని డివిజన్ ప్రజలు కన్నీటి పర్వతం అయ్యారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ యువకులు కావడం మా పరిస్థితులు అర్థం చేసుకొని, మా డివిజన్ బాగు చేస్తారని మేము అందరం చాలా ఆనంద పడ్డామని,పోయిన నెల14వ. తేదీన పనులను ఆపేసి గోదావరిఖనిలో పెద్దపెద్ద కోటేశ్వరులు నివసించే ప్రాంతాలలో రోడ్లు వేస్తున్నారని, మాకు గత 20 సంవత్సరాల నుండి బురదలో కాలం ఎల్లదిస్తూ వస్తున్నామని, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష మా కష్టాలు తిరుస్తున్నారని ఆనందపడుతుండగానే మా ఆనందం కొద్దిరోజులు మాత్రమే ఉన్నాయని, మా కాలనీలో వర్షాకాలం వస్తే ఎమర్జెన్సీ అంబులెన్స్ కూడా మా గల్లీలకు రాలేని పరిస్థితి, చీకటి పడితే విధి లైట్లు లేక విషపురుగులతో మేము పోరాటం చేస్తూ దినదిన గండంగా బ్రతుకుతున్నామని విద్యుత్ స్తంభాలు, కొన్ని గల్లీలో వేశారు,మేము ఆటో నడుపుకుంటే గాని మా ఇల్లు గడువని పరిస్థితిలో ఉన్నామని విద్యుత్ సౌకర్యం, నీళ్ల సౌకర్యం లేక పోవడంతో మేము నెలకు 4000 వేల రూపాయల కిరాయి చెల్లించి అద్దె ఇంట్లో ఉంటున్నామని, దయచేసి కలెక్టర్ జోక్యం చేసుకుని మా ఆటో కాలానికి విద్యుత్ పోల్స్, మిషిన్ భగీరథ నీటి సౌకర్యాలు కల్పించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష ని ఆటో కాలని ప్రజలు కోరారు, దయచేసి కలెక్టర్ స్పందించి సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేసి, ఇందిరమ్మ కాలనీలో,రోడ్లు పూర్తి కానీ గల్లీలు ఇంకా 13 ఉన్నాయని ఆ గల్లీల్లో సిసి రోడ్లు వేసి మాకు రవాణా సౌకర్యం కల్పించాలని, ఇందిరమ్మ కాలని ప్రజలు కోరుతున్నారు , ఆటో కాలనీలో సుమారుగా 14 నూతన విద్యుత్ స్తంభాలు వెయ్యాల్సి ఉందని, మునిసిపల్ అధికారులు వచ్చి సర్వే చేసి మార్కింగ్ చేసి వెళ్లారు. ఇప్పటి వరకు రాలేదని దయచేసి ఈ విషయంలో కూడా చొరవ తీసుకొని మా కాలనిలో నూతన విద్యుత్ పోల్స్ వేసి మా పేద జీవితాల్లో వెలుగు నింపాలని కలెక్టర్ ని వేడుకుంటున్నామని రెండోవ డివిజన్ ప్రజలు అన్నారు.

## అరటి రైతులను దళారుల నుండి కాపాడండి సి. మల్లికార్జున



సింగనమల ( జనం రిపోర్టర్ ) : ఏపిరైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా వ్యాప్తంగా ఉన్న అరటి రైతుల సమస్యల పైన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు డిఆర్ఓ గారికి వినితిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగాజిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున మాట్లాడుతూ,జిల్లావ్యాప్తంగా ఆరటీ రైతులపరిస్థితులుచాలాఅధ్వాన్నంగాఉందిఒక్కోక్కరైతుఎకరా రెండుఎకరములుఉంటే ప్రక్కన ఉన్నమూడు,నాల్గు ఎకరములుకౌలుతీసుకోని ఆరుగాలం శ్రమించి కష్టపడి భూములకు జెసిబి లతో మట్టిని తోలి పశువులు ఎరువులుతోదుక్కి దున్ని ప్రైవేట్ షాపులునుంచి అధిక ధరలకు డ్రిప్పు పరికరాలు తీసుకొని వేసవికాలంలోనే అరటి మొక్కలు నాటుకొని లక్షల రూపాయలు ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అప్పులు తీసుకొని పంటల సాగు చేసి గిట్టుబాటుఅయేధరకోసము ఎదురుచూస్తుంటే అరటి కోనుగోలుచేసే కంపెనీలతో దళారులు కుమ్మక్కైధరలు అమాంతంగా తగ్గించేస్తున్నారుగత15రోజులక్రింద టన్నుఅరటిధర27,వేలరూపాయలు వుంటే ఈ రోజు 14,వేలు,15వేలుకు ధరపడిపోయింది రైతులు కన్నీటి గాధ అంతా ఇంతా కాదు ఎవరికి చెప్పుకోవాలో తెలియనిపరిస్థితి అందుకోసం ప్రభుత్వం వారు దళారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలి నేరుగా కంపెనీ వాళ్ళే అరటితోట దగ్గరికి వచ్చే రైతులతో 25,నుండి 26 వేలతో కొనుగోలు చేస్తే రైతులు పెట్టిన పెట్టుబడి వచ్చి ఎంతోకొంత చేతికి వచ్చే పరిస్థితి ఉంది అందుకోసం ప్రభుత్వము వారు తక్షణమే దళారి వ్యవస్థ పైన కఠిన చర్యలు తీసుకొని అరటి రైతులను ఆదుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, జిల్లా కౌలు సంఘం అధ్యక్షులు వీటీ రామాంజనేయులు రైతు సంఘం నాయకులు గోపాలు పాల్గొనడం జరిగింది.

## బ్యాన్ ఆఫ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన



రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : స్థానిక శ్రీ ఏ. బి. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, రేపల్లెలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ రోజు "బ్యాన్ ఆన్ సింగల్ యూజ్ ప్లాస్టిక్" అనే అంశం మీద విద్యార్థిని విద్యార్థులకు బుధవారం అవగాహనా సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. సి. రవి చంద్ర కుమార్ అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ ప్లాస్టిక్ ను కాలేజీ లోను మరియు తమ తమ ఇళ్లలోనూ వాడరాదని చెప్పారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా విచ్చేసిన ఆంగ్ల అధ్యాపకులు కె. బాలగురవయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లకు బదులుగా






గుడ్డ సంచులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎమ్ దాసు మాట్లాడుతూ టీ మరియు కాఫీ హోటళ్ళలోనూ వారి ఇళ్ల వద్ద మొదటిగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించమని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కమిటీ మెంబర్ డాక్టర్ ఎమ్ బుజ్జి బాబు మాట్లాడుతూ, తమ ప్రయాణాలలోనూ, హోటల్ దగ్గర, వారి ఇళ్లలోనూ నీటిని ప్లాస్టిక్ బాటిల్లలో వాడకం నిషేదించండి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు...

## ముస్తఫా పొగాకు టొబాకో కంపెనీని నివాస ప్రాంతాల నుంచి
## తొలగించాలి... క్యాన్సర్ భారీ నుండి నుంచి కాపాడాలి





పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : పెదకాకాని యాగంటి అపార్ట్మెంట్ దగ్గరలో గల మాజీ ఎమ్మెల్యే ముస్తఫా టొబాకో కంపెనీ గృహ సముదాయాల మధ్యలో నడుపుట వలన కంపెనీలో నుంచి వచ్చే డస్టు మరియు పొగాకు వాసన వలన ఆ ప్రాంతంలో ఉన్న కుటుంబాలలో ఐదుగురు క్యాన్సర్ వల్ల మరణించడం జరిగిందని ఈ విషయమై గుంటూరు కలెక్టర్ కార్యాలయములో గ్రీవెన్స్ డే సందర్భంగా ఇచ్చిన అర్జీలను రిపోర్టుగా పరిగణలోకి తీసుకొని ఈరోజు అధికారులు తనిఖీలు చేపట్టడం జరిగినది ఈ సందర్భంగా ఆ ప్రాంత గృహ సముదాయముల ప్రజలు అధికారులలకు వివరాలు తెలియజేసి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కంపెనీ ఉండుటవలన ఆ కంపెనీలో నుండి వచ్చే ధూళి టొబాకో వాసన పీల్చడం వలన చుట్టుప్రక్కల ప్రాంతాలలో నివసించే వారికి క్యాన్సర్ వ్యాధి వచ్చి ఐదుగురు దుర్మరణం చెందటం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి గృహ సముదాయాల మధ్యలో ఉన్న పొగాకు కంపెనీని ఇక్కడి నుండి మార్పించి గృహ సముదాయాల ప్రజలను వ్యాధులనుండి కాపాడాలని అధికారులను వేడుకొన్నారు అధికారులు మాట్లాడుతూ గృహ సముదాయాల మధ్యలో కంపెనీ ఉండటం ప్రజల అనారోగ్యానికి కారణం అవుతుందని కనుక కంపెనీ యాజమాన్యం వెంటనే తగు చర్యలు చేపట్టి కంపెనీని ఇక్కడ నుంచి తొలగించే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ ప్రాంత నివాసులు దేవళ్ళ ఆంజనేయులు అరుసుమల్లి వెంకటేశ్వరరావు గరికపాటి రమేష్ దేవళ్ళ వెంకటేశ్వర్లు దేవళ్ళ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన
## ఘనత కేవలం ఒక జగన్మోహన్ రెడ్డికి మాత్రమే ఉండేది
### జగన్మోహన్ రెడ్డి పేరు వింటే గుర్తొచ్చేది చెప్పాడంటే చేస్తాడంతే..
### చంద్రబాబు నాయుడు పేరు వింటే గుర్తొచ్చేది మోసం, దగా...







అనంతపురం ( జనం రిపోర్టర్ ) : వైఎస్ఆర్సీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డవైయస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో చేపట్టిన "యువత పోరు" కార్యక్రమంలో ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొన్నారు.ముందుగా జిల్లా పరిషత్ దగ్గర ఉన్న వైయస్సార్ విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వైయస్సార్సీపి శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.సాంబశివారెడ్డి కామెంట్స్..కూటమి ప్రభుత్వం ఎలక్షన్స్ మేనిఫెస్టోలో విద్యార్థులకు, నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసింది.విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా మరియు నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో, నిరుద్యోగ భృతి ఇవ్వడంలో విఫలమైందన్నారు.రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేసి హామీల నెరవేర్చకుండా ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని కాలయాపన చేస్తున్న చంద్రబాబు నాయుడు.ప్రజల పక్షాన ప్రశ్నిస్తే పరిపాలన పక్కన పెట్టి అరెస్టులు చేస్తారు.. విద్యార్థుల సమస్యలను గాలికి వదిలిపెట్టిన కూటమి ప్రభుత్వం.కొత్తగా పిల్లలకు యూనిఫామ్ మారుస్తున్నారు. వాటి మీద పెట్టిన దృష్టి నాడు- నేడు పనులు మీద ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు.మీరు పథకాల పేర్లు మార్చినంత మాత్రాన జగనన్న చేసిన మంచిని ప్రజల గుండెల్లో నుంచి తీసివేయలేరు.జగనన్న గత ఐదు సంవత్సరాలలో ఫీజు రీయంబర్స్మెంట్ ప్రతి మూడు నెలలకు ఒకసారి క్యాలెండర్ ప్రకటించి నెరవేర్చిన ఘనత కేవలం జగనన్నకు మాత్రమే దక్కుతుంది.ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర సచివాలయాల్లో 1,25,000 మందికి త్రప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగనన్న మాత్రమే.విద్యార్థులకు, నిరుద్యోగ, యువతీ యువకులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

## నార్పల మండలం,గూగూడు ఉత్సవాలు,
## శింగనమలలోని శ్రీ రుష్య శృంగ మునీశ్వర దేవాలయం
### ,బుక్కరాయసముద్రం మండలం లోని
### దేవరకొండ కొండమీదరాయుడి దేవాలయాల అభివృద్ధికి



నార్పల, ( జనం రిపోర్టర్ ) : తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి గకి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతి చేశారు.నియోజకవర్గ పరిధిలోని గూగూడు కుల్లాయిస్వామీ వారి ఉత్సవాలకు 4 రాష్ట్రాల( తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర,తమిళనాడు) భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారని, ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ,పర్యాటక పుణ్యక్షేత్రం గా గుర్తింపు ఇవ్వాలని కోరారు.అలాగే శింగనమల మండలంలోని పురాతన చరిత్ర కలిగి, కొండలో ఉన్న శ్రీ రుష్య శృంగ మునీశ్వర దేవాలయానికి రోడ్డు సౌకర్యం కల్పించి గుడి అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని మంత్రి గని కోరారు.అలాగే బుక్కరాయసముద్రం మండల కేంద్రం లోని దేవరకొండ కొండమీదరాయుడి దేవాలయంలో ఇటీవల దక్షిణ భారతదేశంలోని అరుణాచాల అఖండ జ్యోతి తర్వాత మొట్టమొదటి సారిగా ఇక్కడ అఖండ జ్యోతి ఏర్పాటు చేయబడిందని. ఇక్కడ గత ప్రభుత్వ హయాంలో దేవాలయ భూమికి సంబంధించి అక్రమానలు తొలగించి, భక్తులకు గిరి ప్రదర్శన కొరకు సౌకర్యాలు కల్పించాలని వినతి చేశారు. సమస్యలన్నీ విన్న మంత్రి వాటిపై సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , తెలిపారు.

## తరలించేనాటికే
## పద్దెనిమిది సంవత్సరాల వారికి పరిహారం అందించాలి
### పెదవాగు ప్రాజెక్ట్ గండిని త్వరితగతిన పూడ్చాలి
### పదిలక్షల పరిహారం ఎక్కడ...?....సిపిఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ




కుక్కునూరు ( జనం రిపోర్టర్ ) : ఐ టీ డి ఏ కి పోలవరం నిర్వాసితులు న్యూ డెమోక్రసీ నాయకుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున హాజరయ్యారు,ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ నాయకులు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులు అన్నీ రకాలుగా నష్ట పోతున్నారని, వారికి పరిహారం త్వరగా ఇప్పించాలన్నారు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, కోటరామచంద్రాపురం ఐటీడీఏ పీవో కార్యాలయం వద్ద 18 సంవత్సరాలు నిండిన పోలవరం ముంపు నిర్వాసిత యువతకు కటాఫ్ తేదీ లేకుండా తరలించే నాటికే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, వేలేరుపాడు , కుక్కునూరు మండలాల్లో 45.72 కాంటూర్లో ఉన్న గ్రామాలను తిరిగి 41.15లో తీసుకొని ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, అయినా కూటమి ప్రభుత్వం వచ్చాక కాంటూరు లెక్కలు ఉండవని చంద్రబాబు 2022 గోదావరి వరదలకు వచ్చినప్పుడు అన్నారని కానీ వారి ప్రభుత్వం వచ్చినా కాంటూరు లెక్కలు ఏంటని ప్రభుత్వాన్నీ ప్రశ్నించారు,మేడేపల్లి , రామవరం గ్రామ పంచాయతీల గ్రామాలలో ఏర్పడిన తీవ్ర మంచి నీటి సమస్యను పరిష్కరించాలని ఎన్ని నెలలుగా కోరుతున్నా పట్టించుకునే నాదుడే లేడన్నారు, ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా ప్రదర్శన నిర్వహించారు, మరియు ధర్నా అనంతరం పీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు .ఈసందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్,కే గౌస్ మాట్లాడుతూ 41.15కాంటూర్, నిర్వాసితుల కు గత వైసీపీ ప్రభుత్వం ,పది లక్షల రూపాయలు పరిహారం అందించాలనే ఉద్దేశంతో అసెంబ్లీలో జీ వో ఒకటి పాస్ చేసిందని కానీ ఆ ప్రభుత్వం దానిని అమలు చేయకుండా అన్యాయం చేసిందని దుయ్యాబట్టారు, ఈ కూటమి ప్రభుత్వం అయినా ఆ జీ వో ని జారీ చేసి నిర్వాసితులను ఆదుకోవాలన్నారు, పది లక్షలు ఇవ్వాల్సి ఉండగా,6.36, 6.86లక్షల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. నాన్ రెసిడెన్షియల్ గా పేర్కొని తొలగించిన వారి పేర్లను అర్హుల జాబితా లో చేర్చి ఆర్ అండ్ ఆర్ పరిహారం అందించాలన్నారు, మరియు భూమికి భూమి తీసుకున్న వారిభూములను, వేరేవారి పేర్లపై మార్చే ప్రయత్నం ఆపాలని, పెద వాగు తెగిన గండి ని త్వరిత గతిన పూడ్చాలని, పెద వాగు లో నీళ్ళు ఇంకిపోయి పశువులకు నీరు, ప్రజలకు మంచినీరు దొరకని పరిస్థితి అని వెంటనే ఆ సమస్యలన్నీ పరిష్కరించకపోతే నిరవధికంగా ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ జిల్లా, డివిజన్, మండల నాయకులు సిరికొండ రామా రావు, గడ్డాల ముత్యాల రావు,వీరాస్వామి, జంగారెడ్డి గూడెం డివిజన్ పార్టీ కార్యదర్శి సోయం చందర్ రావు,మేడే పల్లి సర్పంచ్ కే,రాంబాబు, కే కల్లయ్య,ఎమ్,మల్లేష్,టీ, సీతా,మున్ని, ప్రశాంత్ , సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కమీషనర్



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీస్ స్టేషన్ ను బుధవారం రోజున కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐ.పి.ఎస్ తనిఖీ చేసారు.స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలని సూచించారు.పెండింగ్ కేసులపై సమీక్ష చేసి వాటికి గల కారణాలు తెలుసుకున్నారు.త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని



అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఇంచార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఉన్న కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ , పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్. ఓ. ఎస్సై అనూష ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 2029లో అధికారం వైయస్సార్ పార్టీదే ..ఆకుల.



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో బుధవారం వైయస్సార్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు పార్టీ జెండా ఎగరవేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూగత వైయస్సార్ పార్టీ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాయని నేడు కూటమి ప్రభుత్వ పాలనలో 9 నెలలకే ప్రజా వ్యతిరేక మొదలైందని పేర్కొన్నారు. విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు, నిత్యవసర ధరలు పెంచడంతో సామాన్యులు అల్లాడుతున్నారని అన్నారు . కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ సూపర్ సిక్స్ పథకాలు అటకేక్కాయని ఆరోపించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైయస్సార్ పార్టీ నాయకులతో పాటు సామాన్య ప్రజలను కూడా వేధిస్తున్నారని ఆయన ఆగ్రహ వ్యక్తం చేశారు. రానున్న 2029 ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలుపు తథ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అక్రమ కేసులకు భయపడవద్దని పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ,మండల వైయస్సార్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీసం తాగడానికి త్రాగు నీరు లేని దుస్థితి



సింగనమల ( జనం రిపోర్టర్ ) : ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్య ప్రకాష్సింగనమల మండలం ఆనందరావు పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో కనీసం విద్యార్థులకు త్రాగునీరు లేని దుస్థితి ఏర్పడిందని ఎస్ఎఫ్ఐ నాయకులు రాచేపల్లి సూర్యప్రకాష్ మండిపడ్డారు. పాఠశాలలో ప్లాంట్ ఉన్న అది పని చేయని పరిస్థితిలో ఉన్నది అయినా ఏమాత్రం పట్టించుకోని విద్యాశాఖ అధికారులు. మాకు సరైన భోజనం, త్రాగునీరు అందించాలని విద్యార్థులు అవస్థలు పడుతున్నా పట్టించుకోని ఉపాధ్యాయ సిబ్బంది. మండల విద్యాశాఖ అధికారులు మరియు జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి వెంటనే ఆనందరావుపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు త్రాగునీరు సరైన భోజనం కల్పించేలా మండల విద్యాశాఖ అధికారులు స్పందించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్ చేస్తున్నాం.

## భారతీయ జనతా పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరిన హసన్ పర్తి యువత



హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) :హసన్ పర్తి 66వ డివిజన్ భారతీయ జనతా పార్టీ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై హసన్ పర్తి మాజీ ఎంపిటిసి పిట్టల కుమార్ స్వామి, మాజీ ఎర్రగట్టు దేవస్థానం చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ సమక్షంలో హసన్ పర్తి యువకులు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది.వారు ఈ



కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ జనతా పార్టీలో చేరిన యువతకు స్వాగతం పలికి పార్టీ క్రమశిక్షణతో పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. యువత పార్టీ కోసం పని చేస్తే వారికి తప్పక మంచి అవకాశాలు లభిస్తాయి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారుపెల్లి రామచంద్రారెడ్డి, రైల్వే బోర్డ్ మెంబర్స్ మేకల హరి శంకర్,దాసరి రాజు, తాళ్ల శ్యాము,హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెద్దమ్మ నాగరాజు,డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, సీనియర్ నాయకులు దాది మధుసూదన్, ఉప్పుల సురేందర్, శీలం బిక్షపతి, కుంభకర్ సాయి, నంద రవితేజ తదితరులు పాల్గొన్నారు.కొత్తగా పార్టీలో చేరిన వారు పెద్దమ్మ సుమంత్, పెద్దమ్మ అఖిల్, పెద్దమ్మ రంజిత్, నానే సందీప్,గోనెల గట్టు స్వామి, కట్ల వెంకటేష్,పిట్టల రోహిత్,కుక్కల క్రాంతి,వల్లాల సుజిత్ ,దానోతుల కిరణ్,పెద్దమ్మ గణేష్, బండి అగ్నివేశ్, కత్తెర్ల మణికంఠ,పెద్దమ్మ రోహిత్,సానబోయిన అక్షిత్ దేవ్ తదితరులు పార్టీలో చేరారు.

## అదనపు లబ్ధితో సొంతింటి కల సాకారం చేసుకోండి.. ఎస్సీ, బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు అదనపు ప్రయోజనం

### లబ్ధిదారులు ప్రభుత్వ చేయూతను సద్వినియోగం చేసుకోవాలి

### : మీడియా సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా, (జనం రిపోర్టర్) :విజయవాడ, మార్చి 12: పెరిగిన ఖర్చుల భారంతో సొంతింటి కలను నెరవేర్చుకోలేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం సువర్ణావకాశాన్ని కల్పించిందని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గృహ నిర్మాణాలను పూర్తిచేసుకోవడం ద్వారా సొంతింటి కలను సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ లబ్ధిదారులకు సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ, పట్టణ) 1.0 కింద గృహ నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు యూనిట్ విలువ రూ. 1,80,000కు అదనంగా వివిధ వర్గాల వారికి ప్రయోజనం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవోఆర్టీ నెం. 09 విడుదల చేసిందని.. ఈ అదనపు లబ్ధితో పేదల సొంతింటి కల సాకారం కానుందని తెలిపారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మీడియా సమావేశంలో మాట్లాడారు. లబ్ధిదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసుకొని సొంతింటిలోకి సగర్వంగా అడుగుపెట్టేందుకు వీలుగా అదనపు రాయితీని మంజూరు చేసినట్లు తెలిపారు. ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ.75 వేలు, పీవీటీజీ (పర్వత ప్రాంత షెడ్యూల్ తెగలు)లకు రూ. లక్ష అదనపు సాయం అందుతుందని వివరించారు. ఎస్సీలకు సంబంధించి ఇప్పటికే 3,822 ఇళ్లు, ఎస్టీలకు సంబంధించి 556 ఇళ్లు, బీసీలకు సంబంధించి 4,018 ఇళ్లు బేస్మెంట్ లెవెల్, ఆపై దశలో ఉన్నాయని తెలిపారు. వీరితో పాటు మిగిలిన లబ్ధిదారులు కూడా రూ. 1.80 లక్షల యూనిట్ విలువకు అదనంగా ప్రభుత్వం కొత్తగా అందించే అదనపు మొత్తాన్ని ఉపయోగించుకొని త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసుకోవాలన్నారు.ఈ నెల 15 నుంచి క్షేత్రస్థాయిలో స్పెషల్ డ్రైవ్:ఇంకా ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించని లబ్ధిదారులకు కూడా అవగాహన కల్పించి వడివడిగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తిచేసుకునేలా ఈ నెల 15 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమెనిటీ సెక్రటరీలు తదితరులు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అవగాహన కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణ సిబ్బంది, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి, లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకునేలా సమన్వయం చేసుకునేందుకు ఆదేశాలిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ను ఆవిష్కరించిందని.. ఇందులో భాగంగా పేదలందరికీ సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. మీడియా సమావేశంలో గృహ నిర్మాణ పీడీ ఆర్.లీలారాణి, డీఈ ఒ.విజయబాబు, ఈఈ జి.కపూర్ పాల్గొన్నారు.(డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

## డీసీఎం వ్యాన్లో అక్రమంగా రవాణా చేస్తున్న 79.50 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 12. రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో.. టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 ఇంక్లైన్ వద్ద, మంథని నుండి గోదావరిఖని మీదుగా మహారాష్ట్ర కి వెళ్తున్న డీసీఎం వ్యాన్ టిఎస్-02-యు ఏ 1517 ద్వారా అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, డీసీఎం వ్యాన్ లో తరలిస్తున్న సుమారు 79.50 కిలో ల బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. వాటి విలువ సుమారు 3,08,100/- రూపాయలు.పట్టుబడిన నిందితుడి వివరాలు:ఏ -2) దేశెట్టి మారుతి 26 సంవత్సరాలు గ్రామం శ్రీపాద కాలనీ, మంథని, పరారిలో ఉన్న నిందితుల వివరాలు:ఏ -1) రాచర్ల రమేష్ గ్రామం మంథనిసిరోంచకు చెందిన యెల్లంకి వీరన్ఏ -4) ఓదెల మహేందర్ గ్రామం మంథని స్వాదినపరుచుకున్న 79.50 పిడిఎస్ రైస్, డీసీఎం వ్యాన్,నిందుతున్ని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ వారికీ అప్పగించడం జరిగింది.

## పార్లమెంటులో మరోసారి సింగరేణి కార్మికుల కోసం గళం విప్పిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 12. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు. 35 ఏళ్ల క్రితం కాకా వెంకటస్వామి ప్రవేశపెట్టిన పింఛన్ స్కీమ్ కింద ప్రస్తుతం కార్మికులు కేవలం రూ 1500 మాత్రమే పొందుతున్నారని, ఇది పూర్తిగా అన్యాయమని ఆయన పేర్కొన్నారు. జీవితాంతం దేశానికి వెలుతురు అందించిన కార్మికులు, రిటైర్మెంట్ తర్వాత తగిన గౌరవంతో జీవించాలంటే, వారి పింఛన్ తక్షణమే రూ 10,000 కు పెంచాలని కేంద్రాన్ని కోరారు. పింఛన్ పెంపుతో కార్మికులు గౌరవంగా, ఆర్థిక భద్రతతో జీవించగలరని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, వారి త్యాగానికి సరైన గౌరవం ఇవ్వాల్సిన సమయం వచ్చిందని ఎంపీ వంశీకృష్ణ వెల్లడించారు.



## ధనవంతులకే అన్ని సౌకర్యాలు...! మేము పేద వాళ్లగా పుట్టడమే మా పాపమా...?



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 12. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీ, పీకే రామయ్య కాలనీలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అసెంబ్లీ ఎలక్షన్ ప్రచార సమయంలో రెండో డివిజన్ లో పర్యటించి, గత పాలకుల నిర్లక్ష్యానికి ఎలాంటి అభివృద్ధికి నోచుకోని రెండవ డివిజన్ ను దత్త తీసుకొని, అభివృద్ధి చేస్తామని మాట ఇవ్వడం జరిగింది, ఇచ్చిన మాట తప్పకుండా ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతు మునిసిపల్ అధికారులకు ఎప్పటికప్పుడు రెండోవ డివిజన్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించగా, డివిజన్ ను సందర్శించి ఇందిరమ్మ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉన్నా 24 గల్లీలను అధికారులు గుర్తించి, సీసీ రోడ్డు వేస్తామని జనవరి నెలలో పనులు ప్రారంభం చేశారు. కొన్ని గల్లీలల్లో సీసీ రోడ్లు తో పాటు పీకే రామయ్య కాలని మెయిన్ రోడ్డు ఎంతో అద్భుతంగా వేయడం జరిగింది.పెద్దపల్లి యువ కలెక్టర్ కోయ హర్ష సూచనతో రెండోవ డివిజన్ పీకే రామయ్య కాలనీ, ఇందిరమ్మ కాలనీ బాగుపడుతుందని ప్రజలందరూ సంతోషపడుతున్న తరుణంలో,ఏ నరదృష్టి తగిలిందో ఏమో తెలియదుగానీ రోడ్ల పనులు మధ్యలో ఆపేసి, సదర్ కాంట్రాక్టర్ వెళ్లిపోయారని డివిజన్ ప్రజలు కన్నీటి పర్వతం అయ్యారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ యువకులు కావడం మా పరిస్థితులు అర్థం చేసుకొని, మా డివిజన్ బాగు చేస్తారని మేము అందరం చాలా ఆనంద పడ్డామని,పోయిన నెల14వ. తేదీన పనులను ఆపేసి గోదావరిఖనిలో పెద్దపెద్ద కోటేశ్వరులు నివసించే ప్రాంతాలలో రోడ్లు వేస్తున్నారని, మాకు గత 20 సంవత్సరాల నుండి బురదలో కాలం ఎల్లదిస్తూ వస్తున్నామని, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష మా కష్టాలు తిరుస్తున్నారని ఆనందపడుతుండగానే మా ఆనందం కొద్దిరోజులు మాత్రమే ఉన్నాయని, మా కాలనీలో వర్షాకాలం వస్తే ఎమర్జెన్సీ అంబులెన్స్ కూడా మా గల్లీలకు రాలేని పరిస్థితి, చీకటి పడితే విధి లైట్లు లేక విషపురుగులతో మేము పోరాటం చేస్తూ దినదిన గండంగా బ్రతుకుతున్నామని విద్యుత్ స్తంభాలు, కొన్ని గల్లీలో వేశారు,మేము ఆటో నడుపుకుంటే గాని మా ఇల్లు గడువని పరిస్థితిలో ఉన్నామని విద్యుత్ సౌకర్యం, నీళ్ల సౌకర్యం లేక పోవడంతో మేము నెలకు 4000 వేల రూపాయల కిరాయి చెల్లించి అద్దె ఇంట్లో ఉంటున్నామని, దయచేసి కలెక్టర్ జోక్యం చేసుకుని మా ఆటో కాలానికి విద్యుత్ పోల్స్, మిషన్ భగీరథ నీటి సౌకర్యాలు కల్పించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష ని ఆటో కాలని ప్రజలు కోరారు, దయచేసి కలెక్టర్ స్పందించి సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేసి, ఇందిరమ్మ కాలనీలో,రోడ్లు పూర్తి కానీ గల్లీలు ఇంకా 13 ఉన్నాయని ఆ గల్లీల్లో సిసి రోడ్లు వేసి మాకు రవాణా సౌకర్యం కల్పించాలని, ఇందిరమ్మ కాలని ప్రజలు కోరుతున్నారు , ఆటో కాలనీలో సుమారుగా 14 నూతన విద్యుత్ స్తంభాలు వెయ్యాల్సి ఉందని, మునిసిపల్ అధికారులు వచ్చి సర్వే చేసి మార్కింగ్ చేసి వెళ్లారు. ఇప్పటి వరకు రాలేదని దయచేసి ఈ విషయంలో కూడా చొరవ తీసుకొని మా కాలనిలో నూతన విద్యుత్ పోల్స్ వేసి మా పేద జీవితాల్లో వెలుగు నింపాలని కలెక్టర్ ని వేడుకుంటున్నామని రెండోవ డివిజన్ ప్రజలు అన్నారు.

## పదవతరగతి విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయాలి.జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు



రాజవొమ్మంగి, (జనం రిపోర్టర్) ::అల్లూరి రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ని మంగళవారం పాడేరు జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు సందర్శించించారు ఉపాధ్యాయులతో స్టాఫ్ మీటింగ్ నిర్వహించారు అకడమిక్ విషయాలు చర్చించారు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు విద్యార్థులకు స్పెషల్ టెస్టులు ప్రతి రోజు నిర్వహించాలని పేర్కొన్నారు మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ వారితో చర్చించి,మెనూ అమలుపై అడిగి తెలుసుకున్నారు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ వారికి మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ గురించి తెలియజేశారు దీనిపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు మెనూ సక్రమంగా అమలు చేయాలని సమయానికి వంట చేసి భోజనాలు విద్యార్థులకు వడ్డించాలని విజ్ఞప్తి చేశారు అనంతరం క్లస్టర్ సమావేశానికి హాజరై క్లస్టర్ పరిధిలో పనిచేస్తున్న ప్రైమరీ ఉపాధ్యాయులతో చర్చించారు ప్రాథమిక స్థాయిలో కనీస అభ్యసన స్థాయిలు మెరుగుపరచాలని అందరూ కష్టపడి పని చేయాలని మండలానికి,జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు చప్పా సత్యనారాయణమూర్తి,పాఠశాల ఉపాధ్యాయులు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ ఉన్నారు

## స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా 2029 కల్లా "అందరికీ గృహములు" అనే గమ్యాన్ని చేరుటకు నిర్మాణము ప్రోత్సాహకముల క్రింద అదనపు ఆర్థిక సహాయము మంజూరు

### : రెవెన్యూ డివిజనల్ అధికారి : కె.బాలకృష్ణ



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, (జనం రిపోర్టర్) : స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా 2029 కల్లా "అందరికీ గృహములు" అనే గమ్యాన్ని చేరుటకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ఎస్సీ,ఎస్టీ మరియు బీసీ లబ్ధిదారులకు గృహ నిర్మాణము ప్రోత్సాహకముల క్రింద అదనపు ఆర్థిక సహాయమును మంజూరు చేయుచూ జీవో ఎమ్ స్ నెం.9, తేదీ.10.03.2025 న జారీ చేసి యున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారము సదరు లబ్ధి దారులకు గృహ నిర్మాణ విషయములో ప్రస్తుతము నిర్మాణములో ఉన్నటువంటి అన్ని గృహములకు ఇప్పటికే ఇచ్చిన ఆర్థిక సహాయము కన్నా అదనముగా ఆర్థిక సహాయమును మంజూరు చేయుచూ సదరు లబ్ధి దారుల గృహ నిర్మాణము పూర్తి చేయుటకు ప్రోత్సహించు చున్నారు. సదరు జి ఓ ప్రకారము ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ మరియు గ్రామీణ) 1.0 మరియు పి.ఎం జే ఏ ఎన్ ఎం ఏ ఎన్ పథకాల కింద ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడిన ఎస్సీ,ఎస్టీ మరియు బీసీ ల లబ్ధిదారులకు యూనిట్ ఖర్చుకు అదనంగా అందరు ఎస్ సి మరియు బీసీ లబ్దిదారులకు రూ.50,000/-, ఎస్టీ లబ్దిదారులకు రూ.75,000/- మరియు పి వి టీ జీ లబ్దిదారులకు 1,00,000/- అదనపు ఆర్థిక సహాయం అందించబడునని తెలియజేయుచూ సదరు లబ్ది దారులు త్వరిత గతిన గృహ నిర్మాణము చేపట్టి ప్రభుత్వ పథకమును సద్వినియోగము చేసుకొనవలసినదిగా కోరడమైనది. నందిగామ డివిజన్ లో ఈ పథకం క్రింద లబ్దిదారుల వివరములు = 27941. ఎస్సీ లబ్దిదారులు - 14952. ఎస్టీ లబ్దిదారులు - 1753. బిసి లబ్దిదారులు - 1124సదరు ప్రభుత్వము వారి అదనపు ఆర్థిక సహాయము మంజూరు విషయము గురించి ప్రజలకు తెలియపరచడం జరుగుతుందింవెన్యూ డివిజనల్ అధికారి, నందిగామ.

# గంజాయి డ్రగ్స్‌తో యువత భవిష్యత్తు కాలరాసిన వైసిపి యువపోరుతో కపట ప్రేమ వలకబోయడం హాస్యాస్పదం



పెదకాకాని(జనం రిపోర్టర్) :జగన్‌ను నమ్మిన యువత జైలుకు చంద్రబాబును నమ్మిన యువత అసెంబ్లీ పార్లమెంట్‌కుచంద్రబాబు పాలనలో రాజధాని అభివృద్ధితో యువత కలలు నెరవేరనున్నాయిలి టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్‌లి :వైసిపి పాలనలో గంజాయి డ్రగ్స్ మాఫియాతో రాష్ట్రంలో యువత భవిష్యత్తు కాలరాసిన వైసిపి యువపోరు కార్యక్రమం చేపట్టడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం జివో నెం77 తీసుకొచ్చి పిజి కోర్సుల్లో రీయింబర్స్మెంట్ ఎత్తివేయడం వలన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సామాజిక వర్గాల యువత ఉన్నత విద్యావకాశాలు కోల్పోయి తీవ్రంగా నష్టపోయారని, నిరుద్యోగ యువతకు కార్పోరేషన్ ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వకుండా ఆర్థికంగా అణిచివేశారని ,రాష్ట్రంలో పెట్టుబడులు లేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నిరాశ నిస్పృహలతో యువత గ్రామ స్థాయిలో గంజాయి డ్రగ్స్ కు బానిసలై పోయారని కొర్రపాటి ఆవేదన వ్యక్తం చేశారు.దళిత యువకుడు సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ లు చేసిన హంతకులను గుర్రాలపై వైసిపి నేతలు ఊరేగించారని దళిత యువకులకు శిరోముండనాలు చేసిన వారికి ఉన్నత పదవులు కట్టబెట్టిన వైసిపి యువతను ఆకట్టుకునేందుకు యువపోరుతో ఎన్ని డ్రామాలు చేసిన రాష్ట్ర యువత నమ్మే స్థితిలో లేరని గుర్తుపెట్టుకోవాలన్నారు.కనీసం బ్యాక్‌లాగ్ పోస్టులు కూడా భర్తీ చేయకుండా ఏటా జాబ్ క్యాలెండర్ లేకుండా నవ్యాంధ్రను నిరుద్యోగాంధ్రగా మార్చిన ఘనత వైఎస్ జగన్‌దేనని. 500 కోట్లు పెట్టి ప్రభుత్వ ప్రజాధనంతో విలాసవంతమైన ప్యాలెస్ నిర్మించుకున్న జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో యువత సంక్షేమానికి గానీ అభివృద్ధికి గానీ దమ్మిడీ కేటాయించకుండా అన్యాయం చేసి నేడు రాజకీయ లబ్ది కోసం కూటమిపై యువతను రెచ్చగొట్టేలా యువపోరు వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.వైసిపి హయాంలో అల్లం వెల్లుల్లి పేస్టు, బొబ్బట్లు వంటి పరిశ్రమలు ఎంఓయులు వస్తే యువత నిరాశతో కలలు కనడం మానేశారని కూటమి అధికారంలోకి వచ్చాక రాజధాని అమరావతి అభివృద్ధితో పాటు రాష్ట్రంలో టెస్లా భారత్ పెట్రోలియం వంటి అనేక అంతర్జాతీయ జాతీయ స్థాయి కంపెనీలు పెట్టుబడులతో ముందుకు రావడంతో యువత కలలు నెరవేరేరోజులొచ్చాయని సంబర పడుతున్నారని అన్నారు.జగన్ వలన ఒక తరం పూర్తిగా నష్టపోయిందని భావితరాలకు కూడా అభివృద్ధి దూరం చేశారని అన్నారు.జగన్ అధికారంలోకి రావడానికి రాష్ట్ర ప్రజల భవిష్యత్తును పణంగా పెట్టేందుకు యువత సిద్ధంగా లేరని అన్నారు .గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత మేధావులు విద్యావంతులు కూటమికి ఘన విజయం అందించి సంపూర్ణ మద్దతు తెలిపారని వైసిపి పార్టీ మూసివేయడం ఖాయమని తెలిసే కేవలం పార్టీ మనుగడ కాపాడుకోవడం కోసమే ఇటువంటి చవకబారు కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు.వైసిపిలో యువతకు జగన్ చంద్రబాబును టిడిపిని బూతులు తిట్టడం ఇతర పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలు సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు చేయడానికి వాడుకుని జైలుపాలు చేశారని యువతకు ప్రజాసేవ అనే అంశమే నేర్పించలేకపోయినందుకు పార్టీ అధ్యక్షుడిగా జగన్ మోహన్ రెడ్డి సిగ్గుపడాలన్నారు.రాష్ట్రంలో యువతకు నిజంగా అన్యాయం జరిగితే అసెంబ్లీలో జగన్ ఎందుకు చర్చలు జరపడం లేదని యువతకు సమాధానం చెప్పాలని లేనిపక్షంలో ఎమ్మెల్యే పదవికి జగన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జగన్ మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా అధికారంలోకి రావడం కల్ల అని రాబోయే రోజుల్లో కూడా ప్రజా సంకల్పంతో చంద్రబాబు పాలనే కొనసాగడం తథ్యమని కొర్రపాటి సురేష్ ధీమా వ్యక్తం చేశారు.

# స్వప్న పాప పుట్టినరోజు సందర్భంగా 50 మంది నిరుపేదలకు భోజన వితరణ



పొదిలి (జనం రిపోర్టర్) :పొదిలి: దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న "మేము సైతం" కార్యక్రమం ద్వారా సామాజిక సేవకు ఓ కొత్త మాదిరిగా నిలుస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా వివాహాది శుభకార్యాలలో భోజనం పంపిణీ చేయడం తెలిసిందే.ఈ సేవా కార్యక్రమాన్ని చూసి స్ఫూర్తి పొందిన పొదిలి వాస్తవ్యులు శ్రీ వేల్పూల స్వప్న పాప పుట్టినరోజును ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని మరింత అర్థవంతంగా మార్చేందుకు, స్వప్న పాప కుటుంబ సభ్యులు 50 మంది నిరుపేదలకు భోజనాన్ని అందించారు.ఈ భోజన పంపిణీ దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వప్న కుటుంబ సభ్యుల చేతుల మీదుగా నిర్వహించబడింది. పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ మరియు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వృద్ధాశ్రమంలో భోజనాన్ని పంపిణీ చేసి మానవత్వాన్ని చాటారు.ఈ సేవా కార్యక్రమం ద్వారా నిరుపేదలు, వృద్ధులు సంతృప్తిగా భోజనం స్వీకరించగా, ఈ మంచి పనికి హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి, సమాజానికి ఉపయోగపడేలా తమ సహాయ సహకారాలు అందిస్తామని స్వప్న కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ మానవీయ కార్యక్రమాన్ని సమర్థించిన దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సభ్యులు, మద్దతునిచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మానవ సేవే మాధవ సేవ అన్న మహత్తర ఆలోచనతో మరింత మంది ముందుకు రావాలని ఆశిద్దాం.

# ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం





రేపల్లె. (జనం రిపోర్టర్) :యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం భారీ కేకును కట్ చేసి పంచిపెట్టారు ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు చదలవాడ శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి మాట్లాడుతూ. 15 సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన వైయస్సార్ సిపి దినదిన ప్రవర్ధమానమై ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచింది అన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలోని ఉన్న బడా నాయకులు కు అనేక ఇబ్బందులకు గురి చేస్తే వాటిని తట్టుకొని నిలిచేందుకు కేంద్రంలోని పెద్దలను ఎదిరించి కేంద్ర మంత్రి పదవులను కూడా కాదనుకొని ప్రజల మద్దతుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి ప్రజల మనలను పొందిన ఏకైక నాయకుడు క వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎంపీగా, రాష్ట్రంలో ప్రతిపక్ష నేతగా ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలిచారన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు జగన్ అన్నారు. అధికారం ఉన్న లేకున్నా ప్రజలలోనేవుంటూ ఎవ్వరి కి ఎటు వంటి ఇబ్బంధులు వచ్చి నా నేనున్నాను అంటూ వారిని అక్కున చేర్చుకుని ఓదార్చే వ్య క్తి జగన్ మోహన్ రెడ్డి అని తెలియజేశారు.త్వరలో పట్టణంలో వైఎస్ఆర్సీపీ కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చిమట బాలాజీ, చిత్రాల ఒబేదు ,, సముద్రాల ప్రభు కిరణ్ నీలా నాంచారయ్య.కమల్ షేక్ అబ్దుల్ కుద్దూస్. లియాకత్ భాష కొలుసు బాలకృష్ణ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం బాపట్లలో జరిగే యువత పోరు కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి శ్రేణులు కదలి వెళ్లారు

# శంకర్‌పల్లిలో ఏప్రిల్ 4న ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ జనుగుర్తి కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి సేంద్రియ రైతుల సమ్మేళనము

**ముఖ్య అతిథులుగా హాజరుకానున్న రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్**



రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్) :శంకర్‌పల్లిలో ఏప్రిల్ 4న ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ జనుగుర్తి కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి సేంద్రియ రైతుల సమ్మేళన కార్యక్రమం జరగనుందని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కోశాధికారి మాణిక్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని అతిథి గృహంలో రైతు సమ్మేళన కార్యక్రమం కరపత్రాన్ని వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర, వ్యవసాయదారుడికి గౌరవం, ప్రజలందరికీ ఆరోగ్యకరమైన ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో దేశమంతటా, మన రాష్ట్రమంతటా మన జిల్లాలో కూడా ప్రయత్నం జరుగుతున్నదని పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు (పెస్టిసైడ్లు) విచక్షణా రహితంగా వాడటం వలన భూమి కలుషితమై పోయింది. కొన్ని చోట్ల భూమి బంజరుగా మారుతున్నది. పంట దిగుబడి కొరకు ఇంకా ఎక్కువ ఎరువులు (యూరియా.డి.ఏ.పి.ల వంటివి) వాడవలసి వస్తోంది. అయినప్పటికీ పంట దిగుబడి పెరగటం లేదనేది అందరి రైతులకు వస్తున్న అనుభవం.



**భూమి సుపోషణ**

**భూమిని సారవంతము చేయటం నేటి ఆవశ్యకత**

మన భారతీయ ఆవు పేడలో, ఆవు మూత్రంలో భూమిని సారవంతము చేసే కోట్లాది జీవాణువులు ఉన్నాయనేది జగమెరిగిన సత్యం, కానీ మనం మర్చిపోయాం. 50, 60 యేండ్లగా అలవాటు తప్పింది. గ్రామాలలో దేశీయ ఆవులు తగ్గిపోయాయి. కొన్ని గ్రామాలలో అయితే 1.2 ఆవులు కూడాలేకుండా పోయాయి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి లేదా సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులకు మంచి పంట పండుతోంది. కొద్ది ప్రయత్నం వల్ల సరియైన ధర కూడా లభిస్తోంది.మెదక్ జిల్లాలో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తల ప్రయత్నం వలన 650 మంది రైతులు రసాయన ఎరువులు వదిలి. భారతీయ గో ఆధారిత వ్యవసాయం ప్రారంభించారు. ఒక వెయ్యి మంది రైతుల సమ్మేళనం జరిగిన విషయం. ఉపరాష్ట్రపతి జగదీవిధనకర్ పాల్గొని, రైతులందరినీ అభినందించిన విషయం మనందరికీ తెలిసినదే.మన తర్వాతి తరాలకు అందించవలసిన అసలైన ఆస్తి ఆరోగ్యం. కాబట్టి అటువంటి ఆరోగ్యాన్నిచ్చే సేంద్రియ వ్యవసాయం చేసే విధంగా అందరమూ ప్రయత్నము చేద్దామన్నారు. అందుకు మీరు కూడా మన పాలంలో ఆరెకరమో, ఒక ఎకరమో వ్యవసాయం ప్రకృతి లేదా సేంద్రియ ఇ్యవసాయం ప్రారంభించమని కోరుతున్నాము. ప్రకృతి లేదా సేంద్రియ వ్యవసాయం చేయుటకు కావలసిన శిక్షణను, సలహాలను జనుగుర్తి శంకరపల్లి, కులకచర్ల, పరిగి, వికారాబాద్ కేంద్రములుగా రైతులు, శాస్త్రవేత్తలు యిప్పునున్నారు. సేంద్రియ వ్యవసాయం చేయడం ద్వారా రైతు పండించిన పంటకు రేటు లేని కారణంగా రోడ్డు మీదే వదిలిపెట్టాల్సిన అవసరం ఉండదు. సేంద్రియ పద్ధతి ద్వారా పండించిన పంటలకు మార్కెట్ సహకారం ఈజీవిఎఫ్ రైతులకు అందిస్తుంది. కార్యక్రమంలో అమరేందర్ రెడ్డి డిఐజి రిటైర్డ్ ఇండియన్ కోస్ట్ గాడ్, మాణిక్య రెడ్డి వ్యాపారస్తులు, నాగిరెడ్డి, మిర్యాల శ్రీనివాస్, బచ్చు రామ్మోహన్, శ్రీపాల్ రెడ్డి, శ్రీనివాస్, రాజేందర్, భస్వరాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, నితిన్, వంశీ పాల్గొన్నారు.

# కిష్టం పల్లి లో వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్సై మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే అని అమరచింత ఎస్ఐ సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని కిష్టం పల్లి గ్రామంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహన చట్టం రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. బండికి సంబంధించిన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత పైన ఆయన పలువురు వాహనదారులకు ఎస్సై అవగాహన కల్పించారు.

# మున్సిపాలిటీ విలీనం మాకొద్దు బాబోయ్..





పొన్నూరు(జనం రిపోర్టర్) :పొన్నూరు మండలంలోని 6 గ్రామాలు పొన్నూరు మున్సిపాలిటీ లో విలీనానికై ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బుధవారం ఆలూరు గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభ పొన్నూరు ఎంపీడీవో జి చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో జరిగింది.గ్రామసభలో గ్రామస్తులు మున్సిపాలిటీలో తమ గ్రామం విలీనం చేయరాదని అధికారుల ముందు అభిప్రాయాలు వెల్లడించారు. గ్రామస్తుల ప్రజాభిప్రాయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎంపీడీవో తెలిపారు.

# వాల్మీకుల సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించిన పాలమూరు ఎంపీ డీకే అరుణకు కృతజ్ఞతలు



అమరచింత నర్వ (జనం రిపోర్టర్) :రాష్ట్రంలో ఆర్థికంగా రాజకీయంగా వెనకబడ్డ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పాలమూరు ఎంపీ డీకే అరుణ పార్లమెంటు సమావేశాలలో ప్రస్తావించడం పట్ల రాష్ట్ర వాల్మీకి సంఘం నారాయణపేట జిల్లా వాల్మీకి ప్రధాన కార్యదర్శి పసుల నీరజ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నర్వ మండల కేంద్రంలో వాల్మీకులతో ఆయన కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఇప్పటివరకు ఆ ప్రస్తావని లేదని విమర్శించారు. తమ సమస్యలను పార్లమెంట్ లో ప్రస్తావించిన ఎంపీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు ఈ సందర్భంగా అన్నారు. వాల్మీకులు ఐక్యంగా పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు గ్రామ, మండల జిల్లాస్థాయిలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం నరసింహ, కార్యవర్గ సభ్యులు సుధీర్, నర్వ మండల అధ్యక్షులు అయ్యన్న, ప్రధాన కార్యదర్శి రాముడు తోపాటు మండలంలోని ఆయా గ్రామాల వాల్మీకులు పాల్గొన్నారు.

# చలో పిఠాపురం సభను విజయవంతం చేయండి.. జనసేన మండల అధ్యక్షుడు నాగిశెట్టి.



పిఠాపురం నియోజకవర్గం(జనం రిపోర్టర్) : చిత్రాడ గ్రామంలో జరిగే జనసేన 12వ ఆవిర్భావ విజయోత్సవ సభకు పొన్నూరు మండలం నుండి జనసేన శ్రేణులు, వీర మహిళలు భారీ సంఖ్యలో తరలిరావాలని పొన్నూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు పిలుపునిచ్చారు. బుధవారం పొన్నూరు మండలం వెల్లలూరు గ్రామంలో ఆయన చలో పిఠాపురం గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రధానంగా మహిళలకు అన్ని విషయాలలో ముందుండి న్యాయం చేసే జనసైనికుడు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పొన్నూరు పట్టణ అధ్యక్షులు షేక్ కరీముల్లా,గుంటూరు జిల్లా కార్యదర్శి మేకల రామయ్య , వెల్లలూరు గ్రామం మండల కార్యదర్శి శివ కోటేశ్వరరావు , పసుమ శ్రీనివాసరావు ,బండి సాయి పుప్పాల గోపి, నిమ్మడ శీను తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుకింద ముత్యాలమ్మ అమ్మవారి మహోత్సవాలు ప్రారంభం.





మొగల్తూరు,(జనం రిపోర్టర్) :మొగల్తూరు పంచాయతీ పరిధి లోని కుక్కలవారి తోట గ్రామంలో వేంచేసియున్న చెట్టుకింద ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రామ సంఘం ఆధ్వర్యంలో ప్రతీ ఏటా ఉగాది సమయంలో ఈ అమ్మవారి జాతర నిర్వహించడం ఆనవాయితీ. జాతర మహోత్సవాల్లో బాగంగా బుధవారం అమ్మవారి ఆలయం వద్ద పందిర నిర్మాణానికి శంకుస్థాపన చేసి అమ్మవారికి పూరి గుడిసె నిర్మించారు. అనంతరం గ్రామంలో అమ్మవారికి హారతులు ఇచ్చి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## మార్చి 17 చలో విజయవాడ జయప్రదం చేయండి సిఐటియు నాయకుడు బాలాజీ నాయక్



నార్పల మండల(జనం రిపోర్టర్) : కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు మార్చి 17 చలో విజయవాడ కరపత్రాలు విడుదల చేసిన సిఐటియు మండల నాయకుడు బాలాజీ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ప్రమాద బీమా అమలు మరియు 132 , 680,57, జీవోలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 మార్చి 17 విజయవాడలో జరుగుతున్న మహా ధర్నాకు పంచాయతీ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకుడు తపాలా శ్రీనివాసులు గూడపురెడ్డి రాజారెడ్డి తపాల శివశంకర్ కడపల నారాయణస్వామి లక్ష్మీనారాయణ సాకే లక్ష్మీ నరసమ్మ కుల్లాయప్ప పెద్దిరాజు మరియు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## విధుల్లో ఆసత్వం ప్రదర్శించకూడదు, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి.... క్రమశిక్షణ నీ టర్న్ అవుట్ ఫిట్నెస్ తో ఆదర్శంగా ఉండాలి....

### పోలీస్ స్టేషన్ ను దేవాలయంగా చూడాలి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 12. నేరాల నియంత్రణలో, ప్రజలకు మొదటగా అందుబాటులో ఉండే బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది పాత్ర కీలకం.రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బందికి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో చాలా వరకు పారిశ్రామిక ప్రాంతం, ఈ ప్రాంతంలో జరిగే ప్రతి విషయం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన సమాచారం ఉండాలి. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఒక టీంలో పని చేసినప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చు. నీట్ టర్న్ అవుట్, ఫిట్నెస్ తో, క్రమశిక్షణ తో ఎదుటివారికి ఆదర్శంగా ఉండాలి. వాహనాలు ను కూడా మంచిగా మైంటెనెన్సు చేయాలి, వాహనం మీ రథం లాంటివి అప్పుడు ఆది మీకు రక్షణ గా ఉంటుంది అన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్యల విషయంలో కమ్యూనల్ సమస్యలనేవి ఒకటి కులాల, మతాల, గ్రూప్ ల మధ్య అలాంటివి మీ పోలీస్ స్టేషన్లో పరిధిలో జరిగినప్పుడు అక్కడ ముఖ్య మైన వారు ఎవరు గుర్తించాలి, కారణాలు తెలుసుకోవాలి వెంటనే సంఘటన స్థలాలను చేరుకోవాలి, ఇక్కడ పరిస్థితులను వెంటనే పై అధికారులకు తెలియజేయాలి.మీరు చేసే డ్యూటీ 24 ×7 అప్రమత్తంగా ఉండవలసి వస్తుంది. మీరు ఏదైనా సంఘటనకు సంబంధించి అలసత్వం ప్రదర్శించినట్లయితే లాండ్ ఆర్డర్ సమస్య తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. క్రమశిక్షణతో విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ, విధులు నిర్వహించినట్లయితే క్షేత్రస్థాయిలో వారిని గుర్తించి రివార్డులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకూడదు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పని చేసినప్పుడే అధికారులకి మంచి పేరు వస్తుందన్నారు.నేరాల నియంత్రణలో,ప్రాపర్టీ సంబంధిత, ఇతర నేరాల నియంత్రణ లో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ అధికారుల పాత్ర కీలకం అని, డయల్ 100 కాల్ వచ్చినప్పుడు అత్యవసర సమయంలో బాదితులకి వేగవంతమైన స్పందన తప్పక ఇవ్వాలని, తక్కువ సమయంలోనే సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలని, సేవలు అందించాలని బ్లూ కోల్ట్స్ ,పెట్రో కార్ సిబ్బంది, ప్రజల పట్ల



బాధ్యతగా మెలగాలని, అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ, అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, అత్యవసర సేవలు అయిన రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, పట్టణాల, గ్రామాలలో జరిగే అవాంఛనీయ సంఘటనలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు మొదలైన వాటికి సంబందించిన డయల్ 100 కాల్ ద్వారా సమాచారం అందిన వెంటనే ఆ ప్రాంతంలో అందుబాటులో ఉన్న బ్లూ కోల్ట్ సిబ్బంది, లేదా పెట్రోల్ వెహికల్స్ సిబ్బంది తక్షణమే స్పందించి తగు చర్యలు చేయవలసిన అంశాల గురించి సూచనలు, ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తమ ఏరియా పై సమగ్ర సమాచారం కలిగి ఉండి ఆ ప్రాంత ప్రజల రక్షణకు భరోసా కల్పించాలని అన్నారు. గస్తీ తిరుగుతున్న ఏరియా నుండి రిపోర్ట్ చేయబడిన అన్ని డయల్100 ఫిర్యాదులను నిర్ణిత సమయంలో అటెండ్ చేయడంతో పాటు బాధితులకు సత్వర సేవలు అందించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, బ్లూ కోల్ట్స్ ,పెట్రో కార్స్ వర్టికల్స్ ఇంచార్జ్ లు, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి సమతా ఫౌండేషన్ చేయూత.....

### 10 వేలు ఆర్థిక సహాయం, 150 మంది కి అన్నదానం....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం: మార్చి 12. పెద్దపల్లి జిల్లా రామగుండం మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీకి చెందిన నిరుపేద యువతి వివాహానికి సమతా ఫౌండేషన్ చేయూతని అందించింది. పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు 150 మందికి అన్నదానం చేశారు. ఈ మేరకు బుధవారం రామగుండం 9వ. డివిజన్ జనగామ శివాలయంలో నిర్వహించిన వివాహ వేడుకలకు తమ సమతా ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను అక్షింతలతో ఆశీర్వదించి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో పదికాలాలపాటు చల్లగా ఉంటూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. అనంతరం దుర్గం నగేష్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో నిరుపేదలకు తమ వంతు సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. నిరుపేద యువతి కావడంతో పెళ్లి భోజనాలు ఏర్పాటు



చేశామని, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సహాయంతో పదివేల రూపాయలు అందజేశామని తెలిపారు. సహాయం అడగ్గానే స్పందించి సహాయం చేసిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాస రాజయ్య, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేశ్, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌస్, కాంగ్రెస్ పార్టీ నాలుగో డివిజన్ అధ్యక్షులు బొడిగె భరత్ గౌడ్, మూడవ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, మూడవ డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాస సునీత, సమతా ఫౌండేషన్ సభ్యులు ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జనగామ స్వామి, చందనగిరి శివ ప్రసాద్, గూడూరు లవన్ కుమార్, మాస శాంత, ముడిమడుగుల సరోజ, కామేర పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కడప రేణిగుంట జాతీయ రహదారి పనులు పూర్తి చేయండి-రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి



నందలూరు, (జనం రిపోర్టర్) :కడప - రేణిగుంట జాతీయ రహదారి ఎన్ హెచ్- 716 ను పూర్తిచేయాలని న్యూ ఢిల్లీ రాజ్యసభ లో కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ వర్యులు నితిన్ జైరామ్ గడ్కరీ ని (యం.పి) రాజ్యసభ సభ్యులు మేడా రఘునాధ రెడ్డి కోరారు. కడప - రేణిగుంట జాతీయ రహదారి ఎన్ హెచ్ - 716 మంజూరు అయ్యి 2 రెండు సంవత్సరాల అయినా ఇంకా పనులు ప్రారంభించలేదని, ఆ పనులను మొదలు పెట్టాలని కోరారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ కడప - రేణిగుంట జాతీయ రహదారి స్టేజ్-1 ఫారెస్ట్ క్లియరెన్స్ లభించింది అని, అటవీ (ఫారెస్ట్) నుంచి అనుమతులు వచ్చాయి అని తెలిపారు. కానీ వన్యప్రాణులు/ఎకోసెన్సిటివ్ జోన్ (ఈ ఎస్ జెడ్) అభివృద్ధికి అనుమతి అవసరమని, ఇంకా అనుమతులు రాలేదని, వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టును రెండు ప్యాకేజీలు, రాయితీ ఒప్పందాలలో అమలు చేయాలని ప్రతిపాదించబడింది అని అన్నారు. రెండు ప్యాకేజీలు అంటే కడప - చిన్న ఓరంపాడు, చిన్న ఓరంపాడు - రేణిగుంట సెక్షన్ నాలుగు లైన్లు ఎన్.హెచ్ -716 ఈ ఏడాది జనవరి నెల 28వ తేదీ న రాయితీదారులతో సంతకం చేయబడిందని తెలియజేశారు. వన్యప్రాణులు/ ఈ ఎస్ జెడ్ క్లియరెన్స్ అందిన తర్వాత పనులు ప్రారంభించడం జరుగుతుంది అని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ వర్యులు తెలియజేశారు.

## సమాఖ్య ప్రతినిధులు, ఆర్ పి లతో నిర్వహించిన సమీక్ష సమావేశం...

### అదనపు కలెక్టర్ నగర పాలక సంస్థ కమీషనర్ అరుణ శ్రీ...




రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 12. స్వశక్తి మహిళలు స్త్రీ నిధి రుణాలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ అరుణ శ్రీ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో, రామగుండం పట్టణ సమాఖ్య ప్రతినిధులు, ఆర్ పి లతో నిర్వహించిన సమీక్ష సమావేశం లో



మాట్లాడుతూ.. ప్రతి సమాఖ్యలో అర్హులందరూ స్త్రీనిధి రుణాలను పొందేలాఅన్ని సంఘాలకు ఇ కె వై సి లు ముందుగానే తయారు చేయాలన్నారు. అన్ని సంఘాల పొదుపు ఖాతాలు ముందుగానే ఆన్ లైన్ అప్ డేట్ చేయించాలని అన్నారు.ఈ సమావేశం లో డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ సతీష్ స్త్రీనిది రీజినల్ మేనేజర్ దుర్గ ప్రసాద్, టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక, కమ్యూనిటీ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రాగుల మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం





చొప్పదండి,(జనం రిపోర్టర్) :చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో సాయిల్ల (ఒగ్గు) వంశీయుల ఆధ్వర్యంలో శ్రీ రాగుల మల్లికార్జున స్వామి భ్రమరాంబికా దేవి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి.ఈ పూజా కార్యక్రమాలు ఆదివారం రోజున పుట్ట బంగారు తెచ్చుట,సోమవారం రోజున మల్లికార్జున స్వామి లగ్నం కార్యక్రమం,మంగళవారం రోజున జోగు తిరుగుట,బుధవారం రోజున నాగవెల్లి కార్యక్రమంతో ముగిశాయి.బుధవారం రోజున నాగవెల్లి రోజున స్వామివారికి దూప దీప నైవేద్యాలు సమర్పించి స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు.కార్యక్రమంలో భాగంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఒగ్గు పూజారులు, సాయిల్ల వంశీయులు,బంధువులు,కుల పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సమావేశం.



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్) :ఈనెల 14వ తేదీన పిఠాపురం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభకు రాజవొమ్మంగి మండలం నుండి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో వెళ్లి సభను విజయవంతం చేయాలని మంగళవారం రాజవొమ్మంగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో జనసైనికులతో మండల ప్రధాన కార్యదర్శి పి వి ఎస్ అప్పారావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జనసేన నాయకులు గుర్రం సాయి మాట్లాడుతూ జనసేన పార్టీ వీర మహిళ పాతర సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో రంపచోడవరం నియోజకవర్గంలో గల 11 మండలాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాజవొమ్మంగి మండలానికి కూడా 5 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని క్షేమంగా వెళ్లి రావాలని కోరారు. జనసేన నాయకులు పసగడుగుల గోపికృష్ణ మాట్లాడుతూ ఆవిర్భావ సభకు వెళుతున్న వారందరికీ ఆయా బస్సులలో మంచినీటి భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి పంచాయతీ ఇంచార్జి పరిశిక దుర్గా సుమంత్, పాడి వీరబాబు, రాజాని నాని బాబు, కర్రి అరవింద్, గూడుపు రాజు,బగ్గు కృష్ణార్జున, కడిమి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బండి రజని కుమార్



హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) : హనుమకొండ పిజిఆర్ గార్డెన్లో ఎల్బీ కళాశాల ప్రిన్సిపాల్, కాంగ్రెస్ నాయకులు బుజుగుండ్ల అరుణ- రవీందర్ కుమార్ కూతురి వివాహం హనుమకొండలోని పిజిఆర్ గార్డెన్లో జరుగగా ఆనాటి సహచర ఎల్బీ కళాశాల అధ్యాపకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షులు డా బండి రజిని కుమార్ తో పాటు తదితరులు ఉన్నారు

## మనిషి ప్రవర్తనలో పరివర్తన రావాలి బ్రహ్మకుమారి లక్ష్మి

నార్పల:(జనం రిపోర్టర్) : ప్రతిమనిషి ప్రవర్తనలో పరివర్తన వచ్చినప్పుడే జీవితం అమృత్త తుల్యంగా మారుతుందని బ్రహ్మ కుమారీ లక్ష్మి తెలిపారు.మండలకేంద్రంలో బ్రహ్మకుమరి ఈశ్వరేయ విద్యాలయం ఆధ్వర్యంలో బ్రహ్మకుమారీ నార్పల కేంద్రం నిర్వాహకురాలు సునీత ఆధ్వర్యంలో త్రిమూర్తి శివబాబా మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మొదట బ్రహ్మకుమా రీ జండా ను ఎగురవేశారు.అనంతరం నిర్వహించిన సత్సంగంలో బ్రహ్మకుమా రీ లక్ష్మి,సునితలు మాట్లాడుతూ నర్పలలోని సంత బజారు లో కేంద్రం ఉందని దీనిలో వారం కోర్సు ఉందని దీనిలో ఆధ్యాత్మిక ఎదుగుదలకు,ధ్యానం,నేర్పిస్తారన్నారు.రుగ్మతల నివారణకు ధ్యానం ఎంతో దోహదం చేస్తుందన్నారు. ప్రతిఒక్కరూ కేంద్రంకు వచ్చి ఆధ్యాత్మికంగా సత్ ప్రవర్తనలో మెరుగు పరచుకోవాలన్నారు. శివ బాబా జయంతి వేడుకలు నిర్వహించారు.కేకు కట్ చేశారు. టోలి ప్రసాదం అందించారు.ఈకార్యక్రమంలో బ్రహ్మకుమారీలు సునీత,సావిత్రి, సభ్యులు ప్రసాద్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com